VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ : శనివారం; ఏప్రిల్ 25, 1953 ★ సంచిక 40

మైనర్ పంచాయితీలలో బహిరంగ వోటింగు చెల్లుతుందని హైకోర్టు తీర్పు

మద్రాసు, ఏప్రిల్ 24

మద్రాసురాష్ట్రంలో మైనర్ పంచాయితీలలో బహిరంగ ఓటింగు చట్టవిరుద్ధంగాని, రాజ్యాంగ విరుద్ధంకాని కాదని నేడు మద్రాసుహైకోర్టు తీర్పు చెప్పింది. బహిరంగ ఓటింగుతో జరిగే ఎన్నికలు చెల్లనేరవని కొంతమంది దాఖలు చేసిన పిటీషన్లపై హైకోర్టు ఈ తీర్పు చెప్పింది. అయితే పంచాయితీ లన్నింటిలో ఎన్నికలకు చౌకగావుండే యంత్రాంగాన్ని వెలకోట్టాలని హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది.

ఆదివారం సంచికలో...

* కార్మికవర్గానికి ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య మేడే అభినందనలు
* అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మేడేనోత్సవ సందేశం
* విదేశీయుల శల్యసారథ్యంక్రింద విశాఖ నౌకా కేంద్రపు దుస్థితి
* ఆంధ్రదేశంలో మన్యం ప్రజల నికృష్ట జీవితం
* తుంగభద్ర ఎగువకాల్వ ప్రాజెక్టు నిర్మాణానికి సూచనలు
* కథ, గేయాలు వగైరా

దేశమంతటా బ్యాంకి ఉద్యోగుల జీతభత్యాల స్కేళ్లు

ట్రిబ్యునల్ అవార్డు వివరాల ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

బ్యాంకు తగాయిదాల ట్రిబ్యునల్ అవార్డులో తరగతుల వారిగా ఆయాబ్యాంకు ఉద్యోగుల జీతాలు, భత్యాల వివరాలు నేడు ప్రకటించ బడ్డాయి.

ఆ యా తరగతుల బ్యాంకులలో జీతాలస్కేళ్లు ఈ విధంగా వుంటాయి:

'ఎ' తరగతి బ్యాంకి 1 వ మండలంలో రూ. 85 నుంచి 280 వరకు; 2 వ మండలంలో రూ. 73 నుంచి 245 వరకు; 3 వ మండలంలో రూ. 66 నుంచి 227 వరకు.

'బి' తరగతి బ్యాంకి 1 వ మండలం : రూ. 73 నుంచి 245 వరకు; 2 వ మండలం : రూ. 66 నుంచి 227 వరకు; 3 వ మండలం : రూ. 57నుంచి 200 వరకు.

'సి' తరగతి బ్యాంకి : 1 వ మండలం - 66 నుంచి, 227 వరకు; 2 వ మండలం - 57 నుంచి, 200 వరకు; 3వ మండలం - 54 నుంచి 191 వరకు.

'డి' తరగతి బ్యాంకి : 1 వ మండలం - 57 నుంచి, 200 వరకు; 2 వ మండలం - 54 నుంచి, 191 వరకు; 3వ మండలం - 50 నుంచి, 182 వరకు.

అంటే దీని ప్రకారం క్రమశః ఇంక్రిమెంటులతో వుండే స్కేలు ఇలా వుంటుంది : 51-3-69-4-85-5-100-6-112-7-140-8-164-9 - 245-10-265-15-280.

కాగా నాలుగు తరగతుల బ్యాంకులకు కనిష్ఠ గరిష్ఠ వేతనాలు మాత్రం ఒకే మాదిరిగా ఉండవు. 1, 2 మండలాలలో వున్న ఉద్యోగులకు ఆదిలోనే ఇంక్రిమెంటుతోసహా జీతం యివ్వవచ్చును. అలాగే గరిష్ఠ పరిమితిని తదనుగుణంగా వారు పెంచవచ్చును కూడా. వివిధ రకాల బ్యాంకులు వాటి వ్యయస్థోమతను దృష్టిలో పెట్టుకొని చిన్నవాటికి తక్కువ జీతాలతో మొదలుపెట్టి క్రమంగా పెద్దవైన కొద్దీ పెంచుతూ వచ్చారు.

కనిష్ఠ పరిమితిని 'డి' తరగతితో ప్రారంభించి "ఏ" తరగతివరకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించిన యీ నాలుగు స్కేళ్ళు నిజానికి 25 సంత్సరాలలో క్రమశః పెరుగుతూ వచ్చే ఒకే పెద్ద స్కేలు అన్నమాట. ఒక మండలం నుంచి మరో మండలానికి వుద్యోగులను బదిలీచేసేప్పుడు, బ్యాంకు తన వ్యాపారాన్ని వృద్ధి చేసేప్పుడు ఈ పద్ధతివల్ల కలిగే మేలు తెలిసి వస్తుందని అవార్డు పేర్కొంటోంది.

20 సంవత్సరాల సర్వీసు ముగిసిన తర్వాత ఆ యాయి స్కేళ్ళలో సమర్థత పరిగణింపబడుతుంది.

ఇంక్రిమెంట్లు

ఉద్యోగులు గ్రాడ్యుయేట్లు అయే పక్షంలో ఆదిలోనే వారి 2 అదనపు ఇంక్రిమెంట్లు ఉంటాయి. ఉద్యోగంలో చేరిన తర్వాతనైనా వారు ఈ న్నత విద్య పొందుతే అలాగ పట్టభద్రులైన ఉత్తీర్ణతలంలో వారికి సౌకర్యం కల్పించబడుతుంది. అలాగే బ్యాంకు సంస్థల పరీక్షలో (ఇంగ్లీషు, స్కాటిష్, ఐరిష్, ఇండియన్) ఒకటవ పార్టులో ఉత్తీర్ణులైతే వారికి ఒక ఇంక్రిమెంటు, 2 వ పార్టులో ఉత్తీర్ణులైతే మరొక ఇంక్రిమెంటు దొరుకుతాయి. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉద్యోగాలలో చేరిన వారికి అట్టి ఇంక్రిమెంటులు ఆదిలోనే దొరుకుతాయి.

తక్కువ వేతనపు స్కేళ్లున్న ప్రాంతానికి ఏ వుద్యోగినైనా బదిలీచేస్తే అక్కడ అతని జీతం తగ్గించడానికి వీలు లేదు. ఎక్కువ స్కేలుగల ప్రాంతానికి బదిలీచేయబడ్డవారికి మాత్రం ఆ ప్రాంతపు స్కేలుప్రకారం వేతం పెంచవలసి వుంటుంది. అయితే యీ ఎక్కువ స్కేలు ప్రాంతంలో ఒక ఏడాదిపాటైనా వుండకుండా అంగి అక్కువప్రాంతానికి తిప్పివేయుడి సప్పుడు అతని వేతం యథాప్రకారం వచ్చేస్తుంది.

అయితే ఈఅవార్డులో పేర్కొన్న స్కేళ్ళకన్న ఏ బ్యాంకులైనా తమ ఉద్యోగులకు ఎక్కువ జీతాలు ఇచ్చుకొనదలచుకుంటే ట్రిబ్యునలుకు ఏవిధమైన ఆక్షేపణా వుండదు. ఈట్రిబ్యునల్ నియామకానికి పూర్వం కాని, విచారణకాలంలోకాని ఏబ్యాంకి ఐనా తన ఉద్యోగులతో జీతాల విషయమై ఒప్పందం చేసుకొని వుంటే యీ అవార్డు ముందర అట్టి ఒప్పందం చెల్లనేరదు.

50 వేల జనాభాకు ఎక్కువ గల నగరాల్లో వున్న బ్యాంకులకు పారిశ్రామిక తగాయిదా ట్రిబ్యునల్ యిచ్చిన అవార్డును అనువర్తింప చేయకూడదని గ్రామీణ బ్యాంకింగు విచారణ కమిటీవారు చేసిన శిఫార్సును యీ ట్రిబ్యునల్ ఒప్పుకొనలేదు.

ఈ జీతాల స్కేళ్ళు "మూలవేతనం" మాత్రమే. ఇతర పరిశ్రమలలోనూ ప్రభుత్వశాఖలోనూ వున్న జీతాలతో "మూల వేతనాలను" మాత్రమే పోల్చి చూడకూడదని మొత్తం వచ్చే రాబడిని పోల్చి చూడాలని అవార్డులో పేర్కొనబడింది.

కరువుభత్యం

కరువుభత్యం అన్ని తరగతుల బ్యాంకులకు కూడా మూలవేతనంలో మూడవ వంతువుండాలి. కాగా ఆయా మండలాలకు కనిష్ఠ గరిష్ఠ పరిమాణాలు నిర్ణయించబడ్డాయి.

1 వ మండలం : కనిష్ఠ పరిమితి 35 గరిష్ఠ పరిమితి 70.

2 వ మండలం : కనిష్ఠం 30 గరిష్ఠం 60.

3 వ మండలం : కనిష్ఠం 25, గరిష్ఠం 40.

ఇంటి అద్దె అలవెన్సు బొంబాయి కలకత్తా నగరాల్లో 100 రూపాయల జీతం వరకూ 8 రూపాయలు 101 నుంచి 200 వరకూ 12 రూపాయలు 200 పైన 16 రూపాయలు ఉంటుంది. 7 లక్షల జనాభాకు పైన గల ఇతర నగరాలలో ఈ పై జీతాలకు వరుసగా రూ. 6 - 9 - 12 లు వుంటుం.

గుమాస్తాలకు శనివారాల్లో 4 గంటలు, మిగతా వారంరోజుల్లోనూ 6½ గంటలు పనిచేసే కాలం. విశ్రాంతి సమయం అరగంటకు తక్కువ గంటకు ఎక్కువ కాకుండా వుండాలి. అందుకని ఈ విశ్రాంతిని ఇదమిత్థంగా ఉద్యోగులే నిర్ణయించుకోవాలి.

అదనపు పని

ఈ పనిగంటలు ముగిసిన తర్వాత ఓవర్‌టైము చేయమని అధికారులు తమ ఉద్యోగులను కోరవచ్చును. అయితే అలాంటి ఓవరుటైము ఏడాదికి 90 గంటలకు మించకూడదు. సాధారణంగా ఏ రోజూనా కూడా ఇది పని వారి లిఖితపూర్వక అంగీకారం లేనిదే రెండు గంటలకు మించి కూడా వుండకూడదు. ఇందులో మొదటిఅరగంటకు జీతం వుండదు. ఆ తర్వాత ప్రతి 15 నిమిషాలకు ట్రిబ్యునల్ విధించిన ప్రకారం జీతం వుంటుంది.

ఇంతకాలం పనిచేస్తేనే కాని బోనసు యివ్వడానికి వీలులేదు అని బోనసుకు అర్హతలు నిర్ణయించకూడదు. మూలవేతనం అలవెన్సులు - ప్రత్యేక అలవెన్సులు అన్నింటినీ కలిపి మొత్తం ఏడాది సంపాదననుబట్టి బోనసు లెక్కలు నిర్ణయించాలి. బోనసును ప్రకటించిన రెండు నెల్లలోపలనే ఒకటి రెండు హాయిదాల్లో చెల్లించివేయాలి. ఎవరినైనా శిక్షించడంకోసం వారికి బోనసును రద్దుచేయడానికి వీలులేదు.

'ఎ. బి'. తరగతులకు మొత్తం జీతంలో 8 1/3 శాతం, 'సి.డి, తరగతులకు 6 1/4 శాతం ప్రావిడెంటు ఫండుక్రింద జమ కట్టుకోవాలి. యీ ఫండుకు బ్యాంకి యజమానులు తరఫున కూడా కొంత చేర్తూ వుండాలి.

హీరాకుడ్ ప్రాజెక్టులో ధనం దుర్వినియోగం

ఆఫీసర్లపట్ల ప్రభుత్వవైఖరిపై స్టేట్స్ కౌన్సిల్ సభ్యులవిమర్శ: ఫైనాన్సుబిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

హీరాకుడ్ ప్రాజెక్టుధనాన్ని దుర్వినియోగం చేసిన ఆఫీసర్లపట్ల ప్రభుత్వం గూడుపుఠాణి అలసత్వ వైఖరిని నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో వివిధ పార్టీలకు చెందిన సభ్యులు తీవ్రంగా విమర్శించారు. 1953-54 కు ఆర్థిక ప్రతిపాదనలను కౌన్సిల్ నేడు ఆమోదించింది.

ఫైనాన్స్ బిల్లుపై నేడు స్టేట్స్ కౌన్సిల్ తిరిగి చర్చ ప్రారంభించినపుడు పండిట్ కుంజ్రూ మాట్లాడుతూ, కాశ్మీర్ ప్రభుత్వానికి 10 కోట్ల గ్రాంటు ఎందుకుగాను యివ్వబడిందో తెలుపాలని కోరారు.

శ్రీమతి మాయాదేవి ఛత్రీ (కాంగ్రెస్-పశ్చిమ బెంగాల్) బెంగాల్ అస్సాం రాష్ట్రాలలోని మాజీ పైనికులు అనేకమంది డార్జిలింగ్‌లో నివసిస్తున్నారనీ, అక్కడ వారికి గృహవసతి కల్పించాలనీ కోరారు. శ్రీమతి అండే లినాటిగా (బాంబే-నీహార్) ప్రభుత్వ ఉద్యోగాలలో కొండజాతి ప్రాంతాల ప్రజలకు రిజర్వేషన్ ప్రాతినిధ్యం ఇవ్వాలని అభ్యర్థించారు.

మంత్రి జోక్యం

ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చర్చలో జోక్యం కలిగించుకుని మాట్లాడుతూ, హీరాకుడ్ ప్రాజెక్టు ఆఫీసర్లపై సభ్యుల విమర్శనలకు సమాధానం చెప్పారు. హీరాకుడ్ ప్రాజెక్టులో అవకతవక వ్యవహారాలు జరిగాయని తెలుసుకున్నపుడు ప్రజలు ఆతురపడ్డారనడానికి తగిన సంతోషం కలిగిందన్నారు. అయితే విమర్శ మరీ మితిమీరితే, హీరాకుడ్ ప్రాజెక్టులో దేశభక్తితో పనిచేసే ఆఫీసర్ల గుండె నిబ్బరం సడలిపోతుందని హెచ్చరించారు.

హీరాకుడ్ ప్రాజెక్టులో పొదుపరితనంతో, శ్రద్ధతో, సమర్థతతో పని జరుగుతున్నదని తాను స్వయంగా చూచినట్లు నందా తెలిపారు. ప్రాజెక్టులో అవక తవకలను ప్రస్తావిస్తూ ఈ విషయమై కమిటీ నియమించబడటానికి చాలా కాలంముందే చర్యతీసుకోబడిందన్నారు. చీఫ్ ఇంజనీరు హోదా తగ్గించబడిందనీ, అనేక సందర్భాలలో విచారణ జరుగుతున్నదని చెప్పడం జరిగింది.

ఫైనాన్స్ బిల్లుపై నేడు స్టేట్స్ కౌన్సిల్ తిరిగి చర్చ ప్రారంభించినపుడు పండిట్ కుంజ్రూ మాట్లాడుతూ, కాశ్మీర్ ప్రభుత్వానికి 10 కోట్ల గ్రాంటు ఎందుకుగాను యివ్వబడిందో తెలుపాలని కోరారు.

శ్రీమతి మాయాదేవి ఛత్రీ (కాంగ్రెస్-పశ్చిమ బెంగాల్) బెంగాల్ అస్సాం రాష్ట్రాలలోని మాజీ పైనికులు అనేకమంది డార్జిలింగ్‌లో నివసిస్తున్నారనీ, అక్కడ వారికి గృహవసతి కల్పించాలనీ కోరారు. శ్రీమతి అండే లినాటిగా (బాంబే-నీహార్) ప్రభుత్వ ఉద్యోగాలలో కొండజాతి ప్రాంతాల ప్రజలకు రిజర్వేషన్ ప్రాతినిధ్యం ఇవ్వాలని అభ్యర్థించారు.

మంత్రి జోక్యం

ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చర్చలో జోక్యం కలిగించుకుని మాట్లాడుతూ, హీరాకుడ్ ప్రాజెక్టు ఆఫీసర్లపై సభ్యుల విమర్శనలకు సమాధానం చెప్పారు. హీరాకుడ్ ప్రాజెక్టులో అవకతవక వ్యవహారాలు జరిగాయని తెలుసుకున్నపుడు ప్రజలు ఆతురపడ్డారనడానికి తగిన సంతోషం కలిగిందన్నారు. అయితే విమర్శ మరీ మితిమీరితే, హీరాకుడ్ ప్రాజెక్టులో దేశభక్తితో పనిచేసే ఆఫీసర్ల గుండె నిబ్బరం సడలిపోతుందని హెచ్చరించారు.

హీరాకుడ్ ప్రాజెక్టులో పొదుపరితనంతో, శ్రద్ధతో, సమర్థతతో పని జరుగుతున్నదని తాను స్వయంగా చూచినట్లు నందా తెలిపారు. ప్రాజెక్టులో అవక తవకలను ప్రస్తావిస్తూ ఈ విషయమై కమిటీ నియమించబడటానికి చాలాకాలంముందే చర్యతీసుకోబడిందన్నారు. చీఫ్ ఇంజనీరు హోదా తగ్గించబడిందనీ, అనేక సందర్భాలలో విచారణ జరుగుతున్నదని చెప్పడం జరిగింది.

తర్వాత ప్రసి. డి. వి. రెడ్డి (పి. యస్. పి.) లు మాట్లాడుతూ హీరాకుడ్‌లో దోపుడుగాళ్లనైనా అధికారు తాను రక్షించడంలేదని మంత్రి ఎందుగానో అనుకుంటే, నమ్మకంకుదరడం లేదన్నారు. దేశంలో రాజకీయ, ఆర్థికవిధ్వంసీకరణ అవసరమని రెడ్డిగారు అన్నారు. ప్రెస్ కమిషన్ స్థానే ప్రెస్ లా కమిటీ వెయ్యబడుతూ, పత్రికా స్వాతంత్ర్యం పత్రికా వ్యవస్థలో కొన్ని అవాంఛనీయ ధోరణులను సరిదిద్దడానికి ప్రెస్ కమిషన్ స్థానే తోడ్పడుతుందని ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీ వి. యం. గుప్త (కాంగ్రెస్-బొంబాయి) వీడీ పొగాకుపై ఒకే విధమైన పన్ను విధించాలని కోరారు.

డాక్టర్ యస్. పి. ముఖర్జీ (కమ్యూనిస్టు-బెంగాల్) మాట్లాడుతూ

దేశంలో సేకరించే బియ్యం ధర

అన్ని ప్రాంతాలలో ఒకే విధంగావుండటం సాధ్యపడదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

దేశంలో ప్రొక్యూర్ చేసే బియ్యానికి అన్ని ప్రాంతాలలో ఒకే విధమైన ధర ఇవ్వటం సాధ్యపడదని ఆహార శాఖ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప నేడు స్టేట్స్ కౌన్సిల్‌లో తెలియచేశారు.

శ్రీ టి. యస్. పట్టాభి రామన్ ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రొక్యూర్‌మెంటు ధరలు 3, 4 సంవత్సరాల క్రితం నిర్ణయించబడ్డాయని, వాటిల్లో మార్పు జరగలేదని చెప్పారు. యు. పి. బియ్యం ధర అన్నిటికంటె హెచ్చని, సరకు మేలురకం కావటమే బహుశా దీనికి కారణమని చెప్పారు.

సప్లేనా : యు. పి. లో నే బియ్యం తక్కువగా వున్నప్పటికీ సోదరభావంతో అది మద్రాసుకు బియ్యం సప్లయి చేయలేదా?

బి. సి. ఘోష్ : అవును. హెచ్చు ధరలకు సప్లయి చేశారు!

కె. యల్. నరసింహం : ఏ రాష్ట్రాలలో ఉత్పత్తి అయినప్పటికీ, సరకు స్వరూపాన్నిబట్టి ధరలు ఒక స్థాయిలో వుండేట్లు చూస్తారా ?

ఉపమంత్రి : సరకునుబట్టి, ప్రాంతాన్నిబట్టి ధరలు నిర్ణయించబడ్డాయి.

రెండుసార్లు పన్ను విధించడాన్ని అరికట్టేపేరుతో ప్రభుత్వం విదేశగుత్తదారులకు రక్షణ ఇస్తున్నదన్నారు. తేయాకు ఎక్సైజు బిల్లు ప్రసక్తి తెచ్చి, వినియోగదారులు హెచ్చు ధర చెల్లించవసరం లేకుండా ప్రభుత్వం చూడాలన్నారు.

శ్రీ తారకేశ్వరపాండే (కాంగ్రెసు-యు. పి.) దేశాభివృద్ధికి పెద్ద పరిశ్రమలను జాతీయం చేయడం అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాలపై ప్రభుత్వం ఇతోధికశ్రద్ధ వహించాలన్నారు.

కోటంరాజు రామారావుగారు (కాంగ్రెస్) మాట్లాడుతూ, సమగ్రమైన సోషలిస్టు ఆర్థికవ్యవస్థ ఉన్నపుడే దేశం బాగుపడుతుందన్నారు. లోటు బడ్జెటులు విజయవంతమవుతాయని, విదేశసహాయం దేశానికి సహాయపడుతుందని విశ్వాసం వెలిబుచ్చారు.

శ్రీ సురేంద్ర మహంతి (గణతంత్ర పరిషత్-ఒరిస్సా) మాట్లాడుతూ, హీరాకుడ్ ప్రాజెక్టు స్వయంపోషకం కావాలనే మంత్రి అభిప్రాయపడితే, డిస్చార్జి చేయబడిన ఆఫీసర్లు హీరాకుడ్‌నుంచి దోపిడీ చేసిన సొమ్ము యావత్తు తిరిగి చెల్లించేట్టు చూడాలన్నారు.

శ్రీమతి పాణిత్రినిగా (కాంగ్రెసు యు. పి.) బీదరికంవల్ల అవాంఛనీయమైన వృత్తులు చేపట్టవలసిన స్త్రీలకు పారిశ్రామిక వసతి గృహాలు నెలకొల్పాలన్నారు.

పంజాబీ రాష్ట్రం

డాక్టర్ అనూప్ సింగ్ (కాంగ్రెస్-పంజాబ్) భాషారాష్ట్రాలు నిర్మించాలని నిర్ణయించినపుడు పంజాబీ రాష్ట్ర నిర్మాణ సమస్యకూడా పరిశీలించబడుతుందని ప్రభుత్వం స్పష్టమయిన ప్రకటన చేయాలన్నారు.

సోనం అయిజాజ్ రసూల్ (కాంగ్రెస్-యు. పి.) రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వాలు తమ ఉద్యోగులకు నిర్బంధ ఇన్సూరెన్సు స్కీము ప్రవేశపెట్టాలన్నారు. శ్రీమతి విద్యకు ఎక్కువ ధనం కేటాయించాలని కోరారు.

పి. యస్. రాజగోపాలనాయుడు (లోక్-మద్రాసు) క్లిష్టమైన ఆర్థిక పరిస్థితిలో సతమతమవుతున్న మద్రాసు రాష్ట్రానికి కేంద్రం సాయపడాలన్నారు.

శ్రీ కె. యస్. హెగ్డే (కాంగ్రెస్) కేంద్ర బడ్జెట్టు కమిషన్ అధ్యక్షుడిని ఎందుకు వ్యాపారీకరించ ప్రశ్నించారు.

శ్రీ వి. రామయ్య (ఎస్. డి. యు-హైదరాబాద్) హైదరాబాద్ సమస్యలను కేంద్రం ఇతోధిక శ్రద్ధవహించాలన్నారు.

డాక్టర్ ఆర్. కె. ముఖర్జీ (నామినేటెడ్) ఉక్కు పరిశ్రమ, కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహం, కాలర్ మార్కెట్ సంస్థానాలకు ఎగుమతి వ్యాపారం-వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

శ్రీ హెచ్. పి. సక్సేనా (కాంగ్రెస్) ఉప్పుపన్ను తగ్గించాలనే డిమాండు వ్యతిరేకిస్తూ, గాంధీ పోరా

(మిగతా 4 వ పేజీలో)

లావోస్ రాజధాని పైకి వియత్‌మిన్ విజృంభణ

ఫ్రెంచి అధికార వార్తా సంస్థ ప్రకటన

పారిస్, ఏప్రిల్ 23

లావోస్ రాజధాని మీదికి వియత్ మిన్ సేనలు విజృంభిస్తున్నాయనీ ఆ రంగంలో తమ రక్షణ వ్యూహానికి ఆయువుపట్టు అయిన అగ్రై మైదానంలోని ఇంచుమించు తమ స్థావరాలన్నీ వియత్ మిన్ ప్రజాసేన చక్రబంధంలో చిక్కుకుపోయాయనీ ఫ్రెంచి అధికారసంస్థ ప్రకటించింది.

లావోస్‌లో వియత్ మిన్ విజృంభణను ప్రతిఘటించేందుకు ఫ్రెంచివారు ఈ మైదానాన్నే ముఖ్యవేదికగా నిర్ణయించుకొన్నారు.

ఒకవైపు మైదానాన్ని చుట్టుముట్టి వియత్ మిన్ సేనలు మరోవైపు, లావోస్ రాజధాని అయిన లువాంగ్ వైపు బాంగ్ మీదికి విజృంభించి, దక్షిణ దిక్కుగా పురోగమిస్తున్నాయనికూడా ఈ వార్తాసంస్థ తెలిపింది.

ఇప్పటికప్పుడే లావోస్ రాష్ట్రంలో మూడోవంతు వియత్ మిన్ వశమయిందని పారిస్‌లోని ఫ్రెంచి అధికారవర్గాలే ఒప్పుకుంటున్నారు. "పెద్ద ఉపద్రవం సంభవిస్తుందా"ని ఒక మంత్రి అన్నట్లు లిమండి పత్రిక రాజకీయ విలేఖరి తెలిపాడు.

ఫ్రెంచి విమానబలం కూడా వియత్ మిన్ పురోగమనాన్ని ఏమీ కుంటుపరచలేకుంటూంది. ఇందుకు ఒకవైపు కొంగారు పడుతూనే మరోవైపు, వాతావరణస్థితి అనుకూలంగా లేకపోవడం కారణమంటున్నారు ఫ్రెంచివారు.

ట్రిబ్యునల్ అవార్డు ప్రముఖుల వ్యాఖ్యలు

మద్రాసు, ఏప్రిల్ 23

బ్యాంకు ట్రిబ్యునల్ అవార్డు వివరాలు పూర్తిగా చూస్తేనే కాని తామిప్పుడేమీ చెప్పలేమని బ్యాంకు యజమానులంటున్నారు.

అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వి. టి. యస్. రామానుజం యీ అవార్డుపై వ్యాఖ్యానిస్తూ "సేన్ అవార్డులో వున్న దుర్లక్షణాలు యీ శాస్త్రి అవార్డులో మరీ దుర్లక్షణాలుగా మారాయి. కాని మంచి మాత్రం ఎక్కడా లేదు."అన్నారు.

భారతదేశం మొత్తానికి ఒకేరకమైన జాతీయ వేతనపరిమితులుండాలని ఉద్యోగులు కోరుకున్నారని, యీ అవార్డు బ్యాంకులను చిన్న పెద్ద తారతమ్యాలేంచి జీతాలలో వ్యత్యాసం కల్పిస్తాయని ఆయన విమర్శించారు.

ఇండియా బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య (బాంబాయి) ప్రధాన కార్యదర్శి శ్రీ జి. యస్. రామన్ మాట్లాడుతూ ఈ అవార్డు బ్యాంకుఉద్యోగులపై ఒకదాడి లాంటిదన్నారు. మండలాలుకరగతులు అనే పేరుతో ఇది బ్యాంకుఉద్యోగులలో చీలికలు కల్పించి ట్రేడ్ యూనియన్ సిద్ధాంతానికే విఘాతం కల్పిస్తాయని విమర్శించారు. ఈ అవార్డు ఇప్పటివున్న సౌకర్యాలను కూడా లేకుండా ఎలా చేస్తుందో వివరంగా వివరిస్తూ బ్యాంకు ఉద్యోగులు తమ హక్కులకై సర్వసిద్ధాలా పోరాడి గీరుతారు అన్నారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎమ్ ఎస్. దేశాయి మాట్లాడుతూ ఈఅవార్డు ఉద్యోగులలో [illegible] అసంతృప్తిని [illegible] అన్నారు.

60 మందిట్రామ్‌కార్మికుల అరెస్టు: కంపెనీకార్యాలయంముందు పికెట్ చేసిన సందర్భంలో

మద్రాస్, ఏప్రిల్ 24

ట్రామ్‌వే యజమానులు నేడు రండాల్స్‌రోడ్డులోని ట్రామ్‌వే కంపెనీ ఆఫీసుకు గుమాస్తాలను తీసుకువెళ్ళి పని చేయించ ప్రయత్నించగా కార్మికులు శాంతియుతంగా పికెటింగు జరిపిన సందర్భములో 60 మందికిపైగా కార్మికులను పోలీసులు అరెస్టుచేశారు. ట్రామ్‌వే కార్మికుల యూనియన్ ఉపాధ్యక్షుడు సంబంధం, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ గోపాలన్ గూడా అరెస్టయినవారిలో ఉన్నారు. యజమానుల కారుమీద రాళ్ళు రువ్వినందువలన కార్మికులను అరెస్టు చేశామని పోలీసులంటున్నారు.

నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ టి. యస్. రామానుజం, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. దామోదరన్, కాన్ఫెడరేషన్ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ [illegible] వి. వెంకటేశ్వర్లు, విద్యుచ్ఛక్తి కార్మికసంఘం కార్యదర్శి శ్రీ టి. ఆర్. [illegible] నేడు ముఖ్యమంత్రిని కలుసుకుని, బ్రిటిష్ ట్రామ్‌వే యజమానులు ట్రాములకు సంబంధించిన రక్షణసాధనాలను విరివిగా తీసుకువెళ్ళకుండా ఆంధ్ర విధానాలని కోరారు. లక్ష్మణం ఆగ్రిసెన్సు బోర్డు, ట్రామ్‌వే స్కీమును స్వీకరించేసుకుని, ట్రాములను నడపాలని సూచించారు.

ట్రామ్‌వే కంపెనీ రిసీవర్ బ్రూక్సును ప్రెసిడెంటు ఉద్దేశించి చట్టంప్రకారం నడుచుకోవాలని మేము ప్రతిపాదించాము. ముఖ్యమంత్రి ఈ విషయాలన్నింటినీ పరిశీలిస్తానని చెప్పారట్లు తెలుస్తున్న.

(వి. వి.)

ధనికేశ్వరం పి.డబ్ల్యు.డి కార్మికుల నిరసన సమ్మె

ఇంక్రిమెంటు ఇవ్వనందుకు అసమ్మతిగా

రాజమండ్రి, ఏప్రిల్ 24

బోనస్‌లతోసహా 1948 నుండి ఇవ్వవలసిన ఇంక్రిమెంట్లు ఇవ్వని కారణంచే ధనికేశ్వరంలోని పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు వర్కుషాపు కార్మికులు నేడుదయం 7-15 నుండి 8-15 వరకు ఒకగంట నిరసన సమ్మె చేశారు. [illegible], బోటు పక్షాన, వర్కుషాపు, రోలింగ్ మిల్ లతోసహా సుమారు నూరుగురు సిబ్బందిలో పాల్గొన్నారు. కార్మిక సంఘ ప్రతినిధులు చీఫ్ యింజనీయర్ సోపరిటెండింగ్ ఇంజనీయర్, ఎక్జిక్యూటివ్ ఇంజనీయర్లను ఈ విషయం తెలియచేయగా వెంటనే యివ్వాడతానని వారు లోపల వాగ్దానం చేశారు. కాని [illegible] వాగ్దానం అమలు [illegible] పర్యవసానంగా కార్మికులు అసమ్మతి తెలుపుతూ మా సమ్మె జరిపారు.

(పి. వి.)

బరువైన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షం ప్రతిపాదించిన విశ్వాస రాహిత్య తీర్మానం 16 ఓట్ల తేడాతో వీగిపోయింది.

హైదరాబాద్ సంస్థానానికి [illegible] సలహాదారును నియమించ [illegible] స్టేట్స్ కౌన్సిల్ లో దేశీయరాజ్యాల మంత్రి [illegible] ప్రకటించారు.

హైదరాబాద్ ప్రభుత్వ బూటకపు రాయితీలు చేయడం
(తెలంగాణా రైతు సంఘం సమీక్ష)

[illegible] : [illegible] పరిశీలించి [illegible] ఖాళీలు [illegible] 30 రూపాయలు ఏప్రిల్ 1 నుంచి 16 వరకు ఈ బుక్కులు ఇవ్వబడుతాయి. 40 పేజీలు, వెల : 0-4-0

ప్రచురణ
విశాలాంధ్ర ప్రచురణాలయం,
[illegible] సికింద్రాబాద్

కన్నమూర్‌లో అఖిలభారత రైతుమహాసభ ప్రారంభం

అమర వీరులకు ప్రతినిధుల జోహార్లు

కన్నమూర్, ఏప్రిల్ 23

11 వ అఖిల భారత రైతు మహాసభ ప్రతినిధుల సమావేశంలో నేడు ఇంతవరకూ అధ్యక్షుడుగావున్న శ్రీ కార్యానందశర్మ స్థానే అధ్యక్షుడు శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్‌ను సభికులకు పరిచయంచేశారు. అంతట శ్రీ యాజ్ఞిక్ అధ్యక్షతన సమావేశ కార్యక్రమం ప్రారంభమైంది.

మార్టిన్ స్టాలిన్, రష్ అధ్యక్షుడు గోట్వాల్డ్, స్వామి సహజానందసరస్వతి, జమంత్ పరిఖండ్ వాడీ (గుజరాతీ) గార్ల మరణానికి సంతాపం వెల్లడిస్తూ తీర్మానాలు చేయబడ్డాయి. రైతుల హక్కుల కోసం పోరాడుతూ అసువులు అర్పించిన అసంఖ్యాక అమరవీరులకు జోహారు లర్పిస్తూ మరొక తీర్మానం ఆమోదింపబడింది. [illegible] రాబలిచిన ముప్పుగాళ్ల ప్రలోభాలకు ప్రభుత్వం అణుమాత్రం నిరాకరించడాన్ని నిరసిస్తూ కూడా తీర్మానించారు.

అనంతరం రాష్ట్రీయ సభ కార్యదర్శి శ్రీ బంకిం ముఖర్జీ ప్రవేశపెట్టిన నివేదికను చర్చించి ఆమోదించారు. అంతకు ముందు వేయిమంది వాలంటీర్లతో విన్యాసం జరిగింది.

నేటి సమావేశానికి [illegible] పార్లమెంటు సభ్యుడు శ్రీ దశరథ్ దేవ్ సంజారీ, శ్రీ సుర్జిత్ సింగ్, సతారానుంచి నానాపాటిల్, ఆంధ్ర రైతునాయకుడు వై. వి. కృష్ణారావు, మున్నగువారు హాజరయ్యారు.

నేటి సమావేశంలోనే అఖిల భారత రైతుమహాసభ సంయుక్త కార్యదర్శి శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ కిసాన్ సభ పాలసీ తీర్మానాన్ని ప్రవేశపెట్టి, అందులోని అంశాలను వివరించారు. తీర్మానాన్ని బంకిం ముఖర్జీ బలపరిచారు. దీనిపై రేపు మధ్యాహ్నం చర్చ జరుగుతుంది.

శ్రీ బంకిం ముఖర్జీ మహాసభకు వచ్చిన సందేశాలు చదివారు. త్రిపురాగణ ముఖ్య పరిషత్తు ప్రతినిధి శ్రీ దశరథదేవ్, సంయుక్త ప్రతినిధులు నాయుడు శ్రీ రంగనాథన్ తమ సంస్థల తరఫున సభికు అభినందనలు అందజేశారు.

నిన్న రాష్ట్రీయ సభా ప్రారంభిస్తూ ప్రతినిధుల సమావేశంలో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ [illegible] పి. అప్పగోపాలన్ [illegible]తో వ్యాసం చదివారు.

శ్రీ [

" భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము "

విశాలాంధ్ర

25-4-53 శనివారం

ప్రపంచ ప్రజల కొక విజయం

బర్మాలోని "విదేశ సేనల" ఆయుధాలను స్వాధీనం చేసుకొని, వెంటనే వారిని బర్మా నుంచి పంపివేయాలని ఐక్య రాజ్య సమితి రాజకీయోపసంఘంలో ఏకగ్రీవంగా ఆమోదింపబడిన తీర్మానం ప్రపంచ ప్రజల శాంతి ఉద్యమానికి ఒక విజయమని చెప్పవచ్చు.

1949 లో ప్రజా విముక్తి సేనలచే చైనా నడిగడ్డ నుంచి పూర్తిగా తరిమివేయబడ్డ కొమింటాంగ్ సైన్యంలోని ఒకభాగం బర్మా భూభాగంలో ప్రవేశించి నిరాయుధులైన ప్రజల్ని విచ్చలవిడిగా కొల్లగొట్టుకుంటున్నారు.

ఈ దోపిడీ మూకలను అమెరికా ప్రభుత్వం ఆయుధాలు, మందు గుండు సామగ్రి యిచ్చి సహాయం చేస్తోంది. అమెరికన్ సైనికాధికారులు వీరికి బాహాటంగా తరిఫీదు ఇస్తున్నారు. ఎప్పటికైనా చైనా భూభాగం మీద దాడి చేయడమే ఈ చాంగ్ మూకల, అమెరికన్ పాలకుల ఉద్దేశం.

ఈ విషయాన్ని అమెరికన్ పత్రికలు సహితం అంగీకరిస్తూ లోగడ కొన్ని రిపోర్టులు ప్రకటించాయి.

అంటే, అమెరికా పాత చరిత్రనుంచి పాఠాలు నేర్చుకోడానికి సిద్ధంగా లేదన్నమాట. కాలగర్భంలో కలిసిపోవలసిన అభివృద్ధి నిరోధకశక్తుల్ని ప్రోత్సహించడం ఇంకా మానలేదన్న మాట.

దీని ఫలితాలు వెంటనే కనిపించాయి. తమ సహాయ సానుభూతులపై పూర్తిగా ఆధారపడుతూ, తమ విదేశాంగ విధానాన్నే మొదటినుంచీ బలపరుస్తూ వచ్చిన బర్మా ఎదురు తిరగవలసిన పరిస్థితి ఏర్పడింది. బర్మాపై ఫార్మోజా అధికారులు (కొమింటాంగు ముఠా) దురాక్రమణ జరుపుతూన్నట్లు ఐక్య రాజ్య సమితిలో బర్మా ప్రతినిధి ఫిర్యాదు దాఖలు చేశాడు. ఇందుకనేక ఆధారాలు చూపెట్టాడు. ఈ దురాక్రమణను ఐక్య రాజ్యసమితి అరికట్టాలని విజ్ఞప్తి చేశాడు.

బర్మా తీర్మానం రాజకీయోపసంఘంలో చర్చకువచ్చినప్పుడు ఇండియా, రష్యా మొదలైన దేశాలు పై విజ్ఞప్తిని బలపరిచాయి. అమెరికా యిరకాటంలో పడింది. బాహాటంగా తీర్మానాన్ని వ్యతిరేకిస్తే ఆసియా రాజ్యాలు ఎదురు తిరిగే ప్రమాదం ఉందని అమెరికా గ్రహించి, మెక్సికో ప్రతిపాదించిన రాజీ తీర్మానాన్ని బలపరచింది. అదే చివరకు ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

దీని ప్రకారం బర్మాలో దురాక్రమణ జరిపేది కొమింటాంగ్ సేనలే నని పేరు పెట్టి ఖండించడం జరగలేదు. అయినా దురాక్రమణదారులు చాంగ్ ముఠాయేనని అందరికీ తెలుసు. వారి నద్ద నున్న ఆయుధాలను లాక్కొని వెంటనే వారిని బర్మా నుంచి పంపివేయాలని తీర్మానం ఖండితంగా చెబుతోంది.

కనుకనే, విషిన్‌స్కీ యీ తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ ఇది "కాపు మేఘాల మధ్య శాంతి రేఖ" వంటిదని చెప్పాడు.

అయితే, ఐక్యరాజ్య సమితిలో తనకుగల సంఖ్యాబలాన్ని ఆధారం చేసుకొని అమెరికా పై తీర్మానాన్ని ఆచరణలో భగ్నంచేసే ప్రమాదం ఉంది. ఐక్యరాజ్యసమితి నిబంధనావళి ప్రకారం ఏ రాజ్యంపై నయినా చర్య తీసుకోవలంటే ఆ రాజ్యాన్ని దురాక్రమణ రాజ్యముగా ప్రకటించాలి.

అలాంటిదేమీ యిప్పుడు జరగలేదు. ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం గల దేశాలన్నీ తమ సర్వశక్తుల్నీ వినియోగించి తీర్మానం కార్యరూపం ధరించేటట్లు చూడాలని మాత్రమే చెప్పబడింది.

అందువల్ల బర్మా పక్షాన నిలబడ్డ ఇండియా వంటి దేశాల బాధ్యత ఎంతో ఉంది. నచ్చే సమావేశంనాటికి కొమింటాంగ్ సేనలు బర్మానుంచి పైకొలగకపోతే, చాంగ్ ముఠాను దురాక్రమణ ముఠాగా ప్రకటించి, ఐక్యరాజ్యసమితిచేత ప్రత్యక్ష చర్యకు దిగేటట్లు ఆసియా దేశాలన్నిటినీ సమీకరించవలసిన అవసరం ఉంది. ఈలోగా ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని బర్మాకు అనుకూలముగా తిప్పుకోడానికి శాయశక్తులా ప్రయత్నించాలి.

ట్యునీషియన్ దేశభక్తులకు ఉరిశిక్షలు

ట్యూనిస్, ఏప్రిల్ 22

నిన్నటి రాత్రి ఫ్రెంచి మిలిటరీ కోర్టు జస్టిస్ చర్యలు జరిపారనే నేరం మోపి ఇద్దరు ట్యునీషియనులకు ఉరిశిక్షలు, నలుగురికి 5 ఏళ్ళనుంచి జీవితాంతం జైలు శిక్షలు విధించింది.

కాంగ్రెసు హయాంలో పేదలకు ఊదర శ్రీమంతులకు శ్రీరామరక్ష!

ఆర్థికబిల్లుపై ఆంధ్రకమ్యూనిస్టునాయకుడు శ్రీ కె. ఎల్. నరసింహంగారి నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన నాటినుంచి, పెద్దపెద్ద బ్రిటిషు వర్తకులపైనా, భారతీయ గుత్తవర్తకులపైనా క్రమంగా పన్నుభారం తగ్గుతూవచ్చింది; ప్రజలపై హెచ్చుతూవచ్చింది అని స్టేట్సుకౌన్సిల్లో ఆర్థికబిల్లుపై మాట్లాడుతూ ఆంధ్ర కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. యల్. నరసింహంగారు అంకెలతో సహా నిరూపించారు.

శ్రీ నరసింహంగారు తమ వాదనను రుజువుచేసే అంకెలను చూపుతూ ఇలా అన్నారు:

1947 - 48 లో ప్రత్యక్ష పన్నులు నూటికి 47 వంతులుండేవి. పరోక్ష పన్నులు 53 వంతులుండేవి. 1953-54 కు విధించిన పన్నులలో ప్రత్యక్ష పన్నులు నూటికి 28 వంతులకు దిగిపోయాయి. పరోక్ష పన్నులు మాత్రం 71.7 వంతులకు పెరిగాయి. ప్రభుత్వం పెట్టుబడిదారుల అడుగులకు మడుగులొత్తుతోందని చెప్పడానికి ఈ దృష్టాంతం చాలదా?

ప్రభుత్వం శ్రేయోరాజ్యాన్ని స్థాపిస్తామని పదేపదే అంటోంది. కాని రాష్ట్రప్రజలకుమాత్రం వారి సంపత్తిలో ఏమీమిగల్చకుండా ఊడ్చిపెడుతోంది. 1950-51 లో రాష్ట్రాలకు మొత్తం 629 కోట్ల రూపాయిల పన్నులోనూ 179 కోట్లుమాత్రం పంచిపెట్టింది. 1952-53 లో మొత్తం 646 కోట్లికూ 100 కోట్లు మాత్రమే యిచ్చింది. ఆర్థికవిచారణసంఘంవారి సిఫార్సుల ప్రకారం మొత్తం ఎక్సైజు పన్నులో నూటికి 40 వంతులు ఆయా రాష్ట్రాల జనాభాను పురస్కరించుకొని యివ్వాలి. ఎలా చూసి నప్పటికీ ఈ మొత్తం రాష్ట్రాలకు తక్కువే అయినా ఈ మాత్రం ఇవ్వడానికి కూడా ప్రభుత్వం వెనకాడుతోంది.

రాష్ట్రాలకు సహాయంచేసే నిమిత్తమున్నూ, వెనకబడినవాటి స్థాయి పెంచే నిమిత్తమున్నూ ప్రభుత్వం తన ఖర్చులను తగ్గించుకొని కొంత డబ్బు పొదుపుచేయాలి. అందుకోసం రక్షణ శాఖ వ్యయాన్ని పరిపాలనశాఖ వ్యయాన్ని బాగా తగ్గించవచ్చును.

రేపు ఏర్పడబోయే ఆంధ్రరాష్ట్రములో రాయలసీమ కోసం ఏటా 4 కోట్లు ఖర్చు అవుతుంది. అందుకని యీ నూతన రాష్ట్రం తన పరిశ్రమలను వృద్ధిచేసుకొని కడుపును పొరదోల గలిగేందుకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలి.

నిరుద్యోగం - సంక్షోభం

నిరుద్యోగం ప్రబలుతూండడంవల్ల ఆర్థికసంక్షోభ తీవ్రతర మౌతోంది. విశాఖపట్నంలోని హిందుస్తాన్ నౌకా నిర్మాణాశ్రమం, నిడదవోలులోని ప్యాసింజరుషెడులే ఇందుకు తార్కాణం. ఫ్రెంచి నిపుణులను దిగుమతిచేయడం వల్ల విశాఖ నౌకానిర్మాణ కేంద్రంలో 813 మంది కార్మికుల కొలువుకు తిలోదకా లివ్వబడ్డాయి. మంత్రులు హామీలిచ్చినమీదట కూడా యిలాగ కొలువులుపోతే వారు నిత్యంతరంలేక సమ్మెకు పూనుకోవలసి వచ్చింది. ఫ్రెంచి నిపుణులను తీసుకొని వచ్చేందుకుగాను 15 లక్షల రూపాయిల ఖర్చు పెట్టవలసివచ్చింది. యీ మొత్తాన్ని రాబట్టేందుకు ప్రభుత్వం పేద కార్మికుల పొట్టకొట్టింది.

నిడదవోలులో ఏప్రిల్ 14 న ప్యాసింజరు షెడులో 418 మంది కార్మికులను కొలువుల నుంచి తొలగించింది. ఇలాగే బకింగ్‌హాం కర్ణాటక మిల్లువారి ఆధ్వర్యాన గల కొండపల్లి గనులు మూతబడ్డాయి. ఇలాగ ప్రతిచోటా యజమానులు, ప్రభుత్వం, విదేశ సామ్రాజ్యవాదులు బరువువంతటినీ కార్మికుల మీదనే వేస్తున్నారు.

1948 లో చేసిన ధీమాచట్టాన్ని ఇంతవరకూ అమలు జరపలేదు. ముసలితనంలో పింఛను, జబ్బుపడ్డా ప్రమాదంలోపడ్డా ఇచ్చే సౌకర్యాలు పరిహారాలువగైరాలు ఏర్పాట్లుఏమీ చేయలేదు.

రైతులస్థితికూడా ఇలాగే వుంది. ముఖ్యంగా వాణిజ్య పంటలు పండించే వారిస్థితిమరీఅధ్వాన్నంగావుంది. ఆంధ్ర దేశంలో పొగాకు రైతులే ఇందుకు తార్కాణం.

ఇంపీరియల్ టుబాకో కంపెనీఅనే గుత్తసంస్థ తన చిత్తం వచ్చినట్లు పొగాకు ధరలు నిర్ణయిస్తూ వుంటుంది. రకరకాల పొగాకుకు ప్రభుత్వం ధరలు నిర్ణయించదు.

ఇంతకీ పొగాకు కావాలంటూన్న హంగరీ సోవియట్ యూనియన్ లాంటి దేశాలతో వస్తుమార్పిడి పద్ధతిపై పొగాకు యిచ్చి మనకు కావలసిన యంత్రాలు వగైరా తెచ్చుకొనవచ్చును గదా? ప్రభుత్వం అలా ఎందుకు చేయడంలేదు? అలాచేస్తే మన పొగాకుకు మంచిధరకూడా గిట్టుతుందు కాదా? ఇప్పుడుగుత్తవర్తకులు పొగాకు రైతులకు సరైన ధరలివ్వడంలేదు. ముడిసరుకు ధర నూటికి 39 వంతులు పడిపోయింది. తయారు సరుకు ధర నూటికి 9 వంతులు పెరిగింది. దీన్నిబట్టి వ్యవసాయకులు ఎంత నిలువు దోపిడీకి గురౌతున్నారో తెలుస్తోంది.

ఈ దృష్టాంతాలన్నిటినిబట్టి చూస్తే వాణిజ్య పంటలు పండించే వారిని సామ్రాజ్యవాదులు పెద్ద పెద్ద గుత్త వర్తకులు నిలువునా దోచుకొని తినడానికి, తోడ్పడేవిధానాన్నే ప్రభుత్వం అవలంబిస్తోందని స్పష్టపడుతుంది.

మన పొరుగునవున్న చైనా ఎలాగ సర్వతోముఖాభివృద్ధిపొందుతూందో కొంచం గమనించండి! అక్కడ 1952 సంలో ఉద్యోగులు, పనివారలజీతాలు 1948 నాటికన్నా నూటికి 60 నుండి 120 వంతులవరకూ పెరిగాయి. కార్మిక ధీమాచట్టంవల్ల 30 లక్షలమంది పనివారు, వారిపిల్లలు పాపలతోసహా కోటిమంది లాభంపొందారు. నేడు వారి ఉత్పత్తి పెరగడమే కాకుండా ప్రజల కొనుగోలుశక్తి కూడా హెచ్చింది. కమ్యూనిస్టుల ఆధ్వర్యాన గల ప్రభుత్వ పాలనలో ఇలాగ దినదినాభివృద్ధి కనిపిస్తోంది. "కమ్యూనిస్టులు సారథ్యం వహిస్తే ఆదేశం ఎన్నోకష్టాల నెదుర్కోవలసి వస్తుంది"అని ఆర్థికమంత్రి గారన్నారు. వారిని యీ చైనా దృష్టాంతాన్ని చూడవలసిందిగా కోరుతున్నాను. అని శ్రీ నరసింహం తమ ప్రసంగాన్ని ముగించారు.

మధ్యప్రాచ్య రక్షణకు అరబ్ సైన్యసంస్థ

లెబనాన్ అధ్యక్షుని నూతన ప్రణాళిక

కైరో, ఏప్రిల్ 21

మధ్యప్రాచ్య రక్షణకై సూయజ్ కాలువ ప్రాంతం కేంద్రంగా అరబ్ సైన్యాధికారి సంస్థను నిర్మించడంకోసం ఈజిప్టు ప్రధాని జనరల్ నగీబ్ ఇతర అరబ్ నాయకులతో ఈ వారం సంప్రదిస్తారని ఊహించబడుతూంది.

లెబనాన్ అధ్యక్షుడు, ఇచిన్ సాద్ రాజు కొడుకు, సౌదీ అరేబియా విదేశాంగమంత్రి ఈ విషయమై నగీబ్‌తో చర్చిస్తారట.

లెబనాన్ అధ్యక్షుడు కమిల్ కమోన్ ఈ మధ్య సౌదీ అరేబియా, సిరియా, ఇరాక్‌లకు వెళ్ళి ప్రధాన సైన్యాధికారులతో సంప్రదించాడు.

తన సంప్రదింపుల ఫలితాలను ఒక ప్రణాళికరూపంలో ఈజిప్టు ప్రధాని ఎదుటపెడతాడట. దానిలో యీ అంశాలుంటాయని ఊహించబడుతూంది.

అరబ్ సైన్యాధికారి సంస్థను నిర్మించడం. అరబ్ లీగ్ సమిష్టి రక్షణ సంధిని అమలుజరపడం.

అరబ్ సైన్యాధికారి సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సూయజ్ ప్రాంతంలో వుంచాలనీ, ఆవిధంగా బ్రిటిష్ సైన్యాలు సూయజ్ నుంచి వెళ్ళిపోవడంవలన కలిగే ఖాళీని అది భర్తీ చేస్తుందనీ కమోన్ చెపుతున్నాడు.

పంచవర్ష ప్రణాళిక ముగిసేనాటికి పాతికవంతు అక్షరాస్యత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

ప్రస్తుతం దేశంలో అక్షరాస్యత 16.6 శాతంవుందని స్టేట్స్‌కౌన్సిల్లో శ్రీ పి. సి. భాన్‌దేవ్ అడిగిన ఒక ప్రశ్నకు విద్యామంత్రి మౌలానా ఆజాద్ నేడు లిఖిత పూర్వకంగా ప్రత్యుత్తర మిచ్చారు. పంచవర్ష ప్రణాళిక ముగిసేనాటికి అంటే అయిదేళ్ళ తర్వాత మొత్తం జనాభాలో పాతికవంతు మందికి అక్షరజ్ఞానం అబ్బగలదని అంచనాలు కట్టినట్టుకూడా ఆయన వివరించారు.

ఇందూరు పేట

నెల్లూరుజిల్లా ఇందూరుపేట శ్రీ భారతీ గ్రంథాలయ సంఘ సర్వసభ్య సమావేశం యీనెల 19 వ తేదీన శ్రీ రాజా సుబ్బరామయ్యగారి యాజమాన్యాన జరిగింది.

భాషారాష్ట్రాల నిర్మాణం ప్రభుత్వ ఉపేక్షాభావం

స్టేట్సుకౌన్సిల్లో శ్రీ సుందరయ్య తీవ్రవిమర్శ

['విశాలాంధ్ర' విశేషరి]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

కమ్యూనిస్టునాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు నిన్న స్టేట్స్‌కౌన్సిల్‌లో ఆర్థికబిల్లుపై ప్రసంగిస్తూ భాషారాష్ట్రాల నిర్మాణంపట్ల ప్రభుత్వం అనుసరిస్తూన్న వైఖరిని తీవ్రంగా నిరసించారు.

భాషారాష్ట్రాలు ఏర్పడవలసిన ఆవశ్యకత వున్నదని ప్రభుత్వం ఒకసారి గుర్తించిన తర్వాత ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాతనే మిగతావాటి సంగతి చూస్తాం అని సాకు ఎందుకు చూపుతున్నారు? అని శ్రీ సుందరయ్యగారు ప్రశ్నించారు. ఈ సమస్యపై విచారణ సంఘాన్ని నియమించి వీడాదిలోపున నివేదిక అందించాలని ఆదేశించి వున్నట్లయితే మొన్న హుబ్లీలో కాల్పులు సాగిందవలసిన పరిస్థితి ఏర్పడివుండేది కాదుకదా అని ఆయన అన్నారు.

హైదరాబాద్ రాష్ట్ర ప్రస్తావన తెచ్చి శ్రీ సుందరయ్యగారిలా అన్నారు.

హైదరాబాదు సంస్థాన విచ్ఛిత్తికి కాంగ్రెసునాయకులంతా సుముఖంగానే వున్నారు. కాని ఆ సమస్యపైన అనధికార తీర్మానం తెస్తే కేంద్రప్రభుత్వం వత్తిడి మూలంగా కాంగ్రెసువారు ఆ తీర్మానాన్ని ప్రతిఘటించి తెల్లమోహాలు వేయవలసి వచ్చింది. అందుకని కనీసం 1954 లోపునైనా భాషారాష్ట్రాల నిర్మాణం విషయమై ఒక నిశ్చితాభిప్రాయానికి వచ్చే నిమిత్తం ఒకవిచారణ సంఘాన్ని నియమించాలని నేను సూచిస్తున్నాను.

పంచవర్ష ప్రణాళిక

పంచవర్ష ప్రణాళిక ప్రసక్తి నెత్తి ఆయన ఇలా అన్నారు:

తగిన డబ్బులేనందువల్ల మద్రాసు ప్రభుత్వం తన ప్రణాళికల నన్నింటినీ మానుకొంది. బెంగాలు పరిస్థితికూడా ఇలానే వుంది. దేశంలో క్షామం విలయ తాండవం చేస్తోంది. రాయలసీమలో తమిళనాడులో మహారాష్ట్రలో, కర్ణాటక ప్రాంతాలలో ఎక్కడ చూసినా కరువు విరుచుకొని పడ్డంవల్ల గ్రామాలకు గ్రామాలే నిర్మానుష్యాలై యున్నాయి. ప్రాణరక్షణ కోసం స్త్రీలు తమ మానాన్ని అమ్ముకుంటున్నారు! కాని ప్రభుత్వం మాత్రం ఈ బాధల్ని పోగొట్టడానికేమీ చేయడంలేదు.

పారిశ్రామిక పరిస్థితికూడా ఇలాగనే మహాదారుణంగావుంది. జనపనార దక్కార, టీ తోటల కార్మికులు కొలువులనుండి తొలగింపబడుతున్నారు. రేషన్‌లైజేషన్ ప్రవేశపెట్టబడుతోంది. విశాఖ నౌకా కేంద్రంనుంచి 800 మంది కార్మికులు తొలగింపబడ్డారు. అలాగే ప్యాసింజరుషెడు కార్మికులకు కూడా కొలువుల్లేకుండా పోయాయి. మద్రాసులో విద్యుచ్ఛక్తిలో కోతవల్ల కోయంబత్తూరులో కొంత కార్మికులు నిరుద్యోగులై పోయారు. రోజుకు 3 షిఫ్టులు పనిచేసేచోట నేడు వారానికి 2 రోజులు పనిసాగడంగగనమౌతోంది. కోలారులో జరేగాం బంగారు గనులు మూతపడ్డాయి. బొగ్గుగనులు, అభ్రకం గనులు మెండలయినచోట్ల పనివారిని కొలువులనుండి పెద్దపెట్టున తొలగిస్తున్నారు.

సామ్రాజ్యవాదులతో లంకె

చేనేత పారిశ్రామికులు ఆకలికినకనక లాడుతున్నారు. అయినా వీటినివేటినీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. నిలవవున్న 70 కోట్ల గజాల చేనేతబట్టను అమ్మడానికి దారికానక ప్రభుత్వం ఒకమూల నిలగిలాడుతూ చేనేతఉత్పత్తిని ఇంకా పెంపొందించడం ఎలాగా అని ఆలోచిస్తోంది. ఇలా దేశంలో సంక్షోభం పెరుగుతూవుంటే ప్రభుత్వంకళ్ళు మూసుకొని కూర్చుంది. ఇంకా బ్రిటిషు-అమెరికన్ ఆర్థిక వ్యవస్థతో లంకెపెట్టుకొనే వుంది. కాని సోవియట్ యూనియన్, చైనా, తూర్పు యూరపు దేశాలలో ఆర్థిక సహకారం పెంపొందించుకోవాలనే విషయాన్ని ఆలోచించనైనా ఆలోచించడంలేదు.

ప్రభుత్వ యంత్రాంగం ఎంత చక్కగా వుందో చూడ్డానికి ఒక్క రవాణాశాఖను తీసుకొంటే చాలును. విజయవాడనుండి ఢిల్లీకి ఆరవతేదీన పోస్టు చేసిన వుత్తరం 18 వ తేదీన నాకు విజయవాడలో అందింది. అంటే పోస్టులు శాఖ ఎంత చక్కగా పని చేస్తూందో తెలుస్తుంది. మనది స్వతంత్ర దేశం అందుకని టెలిగ్రాములు కూడా సెన్సారవుతూ వుంటాయి అంటే అసలు వ్యక్తికి అని అందనే అందవు.

ఇతరదేశాలతో తమకు స్వేచ్ఛాసంబంధాలున్నాయని ప్రభుత్వం ఘనతగా చాటుకుంటుంది. కాని కన్ననూరులో జరిగే అఖిలభారత కిసాన్ సభకు చైనా, నుంచి ప్రతినిధులు వస్తూవుంటే వారికి విసాలని వ్యడానికి నిరాకరించింది. ఇక్కడినుంచి ఎవరినీ రష్యా, చైనా తూర్పుయూరపు దేశాలకు వెళ్లనివ్వదు ప్రభుత్వం. అలాగే ఆ దేశాలనుంచి ఎవరినీ ఇక్కడకు రానివ్వదు. ఈ విధంగా ప్రభుత్వం తన చుట్టూ ఒక ఉక్కుతెర కట్టుకుంటోంది: అంటే ఈ దేశానికి ఇతర ప్రజాతంత్ర దేశాలకు సంబంధం లేకుండా మధ్య "కట్టుతెర" వేస్తోంది కానిఅమెరికా బ్రిటనుమొదలైన దేశాల విషయంలో శాకపోకలకు ఏ విధమైన అభ్యంతరమూ పెట్టడంలేదు.

ఈ స్టేట్సు కౌన్సిలు సభను రద్దుచేసికొంతడబ్బు మిగల్చండి అని నేను సూచించాను. కాని యీ సూచనను ప్రభుత్వం పట్టించుకోనడంలేదు. రాజ్యాంగం ప్రకారం డబ్బుకు సంబంధించిన బిల్లులుతప్ప మిగతా వాటిని యీ సభలో ముందు ప్రవేశపెట్టవచ్చును.

కాని అటువంటిదేమీ జరగడంలేదు. ఈ సభలోంచి ప్రత్యేక సెలక్టు కమిటీలను ఏర్పాటు చేయడంలేదు సరికదా మరణముంకాల బిల్లు వగైరాలపై కొసకు సంయుక్త సెలక్టు కమిటీలను కూడా ఏర్పరచడంలేదు. అనవసరంగా అనేక ఇతర కమిటీలు ఏర్పరచబడుతున్నాయి.

ఏదో ఒక విధంగా డబ్బు గడించడమే ఆర్థికమంత్రి ఉద్దేశ్యం. ఆయన శ్రీమంతులపైన పన్నులు వేయజాలడు కాబట్టి పేదలపైన పన్నులు వేస్తున్నాడు. కాని ఇది ప్రభుత్వ పతనానికి మార్గంకాని అభ్యుదయానికి దారికాదు. రష్యా చైనాల్లో ప్రజల జీవనస్థాయి క్రమంగా పెరుగుతోంది. ఇక్కడ నానాటికి అదితీసి కట్టు అవుతూండడానికి కారణమంతా కమ్యూనిస్టుల నెత్తిన ప్రభుత్వం తోస్తోంది. శ్రీమంతులకు సంబంధించిన పోట్లాట ప్రత్యక్ష పన్నులు వేయడానికి ప్రభుత్వం నిరాకరిస్తోంది. మరణ ముంకాల బిల్లు లేవాలనే ఆతురత ప్రభుత్వంలో కానరావడంలేదు.

ప్రజలకు వివరించడం ఒకటే మార్గం

పార్లమెంటులో అధిక సంఖ్యాకులైన కాంగ్రెసువారు తమ అలవెన్సులలో అయిదు రూపాయలు తగ్గడానికి కూడా అంగీకరించటంలేదు. ఇటువంటి పరిస్థితుల్లో మాకు ప్రజల ముందుకుపోయి పరిస్థితులన్నీ వారికి చిప్పి చెప్పడం తప్ప వేరే మార్గం కానరావడంలేదు. "అయ్యలారా మీరు మమ్మల్ని పార్లమెంటుకు పంపించారు కాని, అడవిలో అరచినట్టుగా మేమక్కడ ఏంచెప్పినా వినిపించుకొనే నాథుడు లేడు. కాంగ్రెసువారికి సంఖ్యాబాహుళ్యం వుంది. ప్రజాధనాన్ని అదేపనిగా దుబారాచేయడం వారికిష్టం. అందుకని మీరు కాంగ్రెసుపార్టీని మెజారిటీలో వుంచినంతకాలం పార్లమెంటు నుంచి ఏమీ ఆశించకూడదు" అని మేం ప్రజలకు చెప్పవలసి వుంటుంది. ఇంతకన్నా వేరేమీ చేయలేం. అని శ్రీ సుందరయ్యగారు తన ప్రసంగాన్ని ముగించారు.

1953 ఏప్రిల్ 25 శనివారం
విజయ సంవత్సర
వైశాఖ శుద్ధ,
ద్వాదశి తె. 4 - 4
పుబ్బ ఉ. 9-9

చదవండి
పీరకుంకుమ
వెల : 1-0-0.

కంచుకాగడా

అబద్ధాలూ - అభిప్రాయాలూ

రుజువు చేయడానికి తగినన్ని సాక్ష్యాధారాలు, దృష్టాంతాలు వున్న విషయం "సత్యం". అటువంటి దృష్టాంతాలు, సాక్ష్యాలు లేని విషయం "అభిప్రాయం".

సత్యానికి ఒక నిర్ణీతమైన రూపము, విలువ వుంటాయి. కాని అభిప్రాయాని కలాంటి వేవీ వుండవు. అందుకనే అభిప్రాయాన్ని ఏర్పరచుకొనడం అంత సులువు.

కుందేటికి మూడే కాళ్ళుంటాయని ఒకరి అభిప్రాయం - గోళ్ళాండ మిరియాలు తాటికాయలంత వుంటాయని మరొకరి అభిప్రాయం. కోడి - కుంపటీ లేకపోతే ప్రపంచానికి పొద్దు పొడవదని ముసలమ్మ అభిప్రాయం. తాను మోస్తూ ఉండబట్టి కాని, లేకపోతే యీ మిన్ను విరిగి మీదపడి ప్రపంచాన్ని పచ్చడి పచ్చడి చేసేది, అని తీరువు పిట్ట అభిప్రాయం.

ఇంతవరకూ బాగానేవుంది. అభిప్రాయం తన పరిమితుల్లో వున్నంత కాలం ఎవరికీ ఇబ్బందిలేదు. కాగా ఈ అభిప్రాయమే పదహారణాల సత్యమని డబాయించి, బుకాయించి, అశక్త దుర్జనత్వానికి పూనుకొన్నప్పుడే వస్తుంది చిక్కు. ఇలాంటివారికి నచ్చజెప్పడం బ్రహ్మతరంకూడా కాదంటాడు భర్తృహరి.

మన కాంగ్రెసు పాలకులతో కూడా సరిగ్గా ఇలాంటి చిక్కే వచ్చిపడింది.

మొన్న స్టేట్సుకౌన్సిలులో హోం మంత్రి కట్జూగారు తమ అమూల్యాభిప్రాయాలు కొన్ని వెలిబుచ్చారు. తెలంగాణా కమ్యూనిస్టులపట్ల అప్పగించినవి పోగా ఇంకా దాదాపు 15-20 వందలవరకూ ఆయుధాలుంటాయని ఆయన ఒక ప్రకటన చేశారు.

ప్రత్యక్షంగా హైదరాబాదు వ్యవహారాలు చూస్తూన్న బూర్గుల మంత్రిగారు ఆ మధ్య ఆరువందలే వుంటాయంటే నూరు అంతకు మూడు రెట్లుంటాయంటున్నారేం స్వామీ అని ప్రశ్న వేస్తే—

—ఇదిగో అబ్బాయి! అందనాలన్నీ అభిప్రాయాలకు సంబంధించిన బాపతు. ఇందులో ఎవరి అభిప్రాయం వారిది, అని మంత్రిగారుజవాబిచ్చారు.

లోగడ ఒకసారి ఈ మంత్రిగారే పార్లమెంటు సభలో మాట్లాడుతూ రావలసిన ఆయుధాల సంఖ్య 14 వేలు అన్నారు. హైదరాబాదు హోం మంత్రిగారు 2 వేలుంటాయన్నారు. హైదరాబాదు ముఖ్యమంత్రిగారు ఆరువందలకు మించివుండవు అన్నారు.

ఇవన్నీ అభిప్రాయాలు మాత్రమే - సైగా "మేమలా ఊహిస్తున్నాం. మాకింకా సరైన అంకెలు అందలేదు" అని మంత్రిగారంటున్నారు.

అసలు తెలియని విషయాన్ని-లేని విషయాన్ని - తెలిసినట్లు, ఉన్నట్లు చెప్పాలంటే అబద్ధాన్ని ఆశ్రయించాల్సి వస్తుంది అబద్ధంచెప్పదలచుకున్నప్పుడు "ఆరువంద" లైనా ఒకటే, "అరవైవేలు" అయినా ఒకటే. కాదనదలుచుకున్నవారు ఆరువందల్నీ కాదంటారు. అరవైవేలనీ కాదంటారు. కాబట్టి అబద్ధానికి అంతేమిటి - అభిప్రాయానికి వింతేమిటి - అనుకున్నట్లున్నారు మంత్రిగారు.

పరిస్థితి యీవిధంగానే వుంటే ఎవరికీ బాధవుండదు. కాని అబద్ధాలాడిన వ్యక్తి అధికార ప్రాబల్యంగలవాడు; ఆయన వెనక లాఠీలు - తూటాలు, సన్నీలు - పట్టాలు బోలెడున్నాయి. నీటి ఆసరాతో మంత్రిగారు ఒక్కనాలుకతో కాదు ఆదిశేషవులాగ వేయి నాల్కలతో అబద్ధాలాడుతారు. కాని—అబద్ధాల పేరుచెపితే ప్రజలు అగ్గిమీదపిస్తారు ఆమాటనిజమే! అందుకనేకదా మంత్రిగారు - ఒక్క మంత్రిగారేమిటి కాంగ్రెసు వారెవరూకూడా ప్రజల ముందుకురారు. వస్తే ప్రజలూరుకోరు!

ఆంధ్రదేశ సర్వతో ముఖాభివృద్ధికి కృషిచేసే వారందరితో సహకారం

కమ్యూనిస్టుపార్టీ సంసిద్ధమని విజయవాడ విలేఖరుల గోష్ఠిలో శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారి వివరణ

విజయవాడ, ఏప్రిల్ 24

నూతనాంధ్రరాష్ట్రంలో, తెలుగు ప్రజల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన కనీస కార్యక్రమ ప్రాతిపదికపై అన్ని పార్టీలతోను సహకారానికి కమ్యూనిస్టుపార్టీ ఎల్లప్పుడూ సంసిద్ధమేనని భారత కమ్యూనిస్టుపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు నిన్న యిచ్చట పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఉద్ఘాటించారు.

నిన్న సాయంత్రం 4 గంటలకు ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరిగిన పై గోష్ఠిలో శ్రీ రాజేశ్వరరావుగారు నూతనాంధ్ర రాష్ట్రావతరణ సందర్భంలో ఉత్పన్నమయ్యే వివిధ సమస్యలను వివరించారు. ఆ సందర్భంలో వారింకా యిలా అన్నారు:

"తెలుగు ప్రజల చిరకాలవాంఛితమయిన ఆంధ్ర రాష్ట్రం రేపటిలో అవతరించబోతున్నది. స్వరాష్ట్రంలోనే తమ సంస్కృతి వికాసము, ఆర్థిక సమస్యల పరిష్కారము సాధ్యమని ఆంధ్రులు యిన్నాళ్ళు కలలుకంటున్నారు.

ఈ ప్రజాభీష్టాని కనుగుణంగావున్న కార్యక్రమాన్ని-చాలా సామాన్యమైన, విస్పష్టమైన కార్యక్రమాన్ని - ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ తెలుగుప్రజల ఎదుట, వివిధ రాజకీయపార్టీల యెదుట వుంచింది. ఈకార్యక్రమంలో ఎవరూతప్పుపట్టజాలరు. ఆంధ్రదేశ సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించే వారందరితోను సహకారానికి తానుసిద్ధమనికమ్యూనిస్టుపార్టీ బహిరంగంగా ప్రకటించింది. ఈ సందర్భంలో స్వల్ప భేదాభిప్రాయాలను ఆవల వుంచుటకు కూడా పార్టీ తన సంసిద్ధతను తెలియచేసింది.

దొంగలమధ్య పూళ్ళపంపకం

ఈనాడు, మొత్తం ఆంధ్రజాతి శ్రేయస్సును దృష్టిలో వుంచుకొనుటగాక దొంగలు పూళ్ళు పంచుకున్నట్లు పదవుల పంపకానికి ప్రాకులాడుతూన్న కాంగ్రెసు, ప్రజా-సోషలిస్టు, కృషికార్-లోక్ పార్టీ నాయకుల ధోరణి గర్హనీయం. కమ్యూనిస్టు వ్యతిరేక కూటమి నిర్మాణానికి వారు చేస్తున్న ప్రయత్నాలు విఫలగావట

మద్యనిషేధం రద్దుద్వారా మూడుప్రాజెక్టులనిర్మాణం

రాయలసీమ శాశ్వత క్షామ నివారణకు శ్రీ మోటూరి హనుమంతరావుగారిసూచన

ఉరవకొండ, ఏప్రిల్ 20

ఆచరణలో విఫలమైన మద్యనిషేధచట్టం రద్దు ద్వారా ఐదేండ్లలో 25 కోట్ల రూపాయల ద్రవ్యసేకరణ చేయవచ్చునని, శాశ్వత క్షామ నివృత్తికై ఆ ద్రవ్యంతో మూడు రాయలసీమ ప్రాజెక్టులు నిర్మించవచ్చునని మొన్నటిదినం ఇచ్చట జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ, ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ మోటూరి హనుమంతరావుగారు సూచించారు.

అనంతపురంజిల్లా ఉరవకొండ పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన గత 18 వ తేదీ సాయంకాలం పాత బస్‌స్టాండులో గొప్ప బహిరంగసభ జరిగింది. పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జి. నెట్టుకల్లప్పగారు అధ్యక్షత వహించారు.

ఆంధ్ర కమ్యూనిస్టునాయకులు శ్రీ మోటూరి హనుమంతరావు (ఎం. ఎల్. ఏ) గారు ఉపన్యసిస్తూ, కాంగ్రెసు దుష్పరిపాలనను వివరించారు. బ్రిటిషువారి హయాంలో, కాంగ్రెసు ప్రభువుల కాలంలో రాయలసీమ కరువుసీమగా మారిందన్నారు. ఆకలిచావు లనేకచోట్ల సంభవించినా వేరుకారణాలవల్ల మరణించినట్లు ప్రభుత్వం రికార్డులు పుట్టింపజేస్తున్నదని సోదాహరణముగా నిరూపించారు. రాజాజీ ప్రభుత్వం 'యింతకాలం వున్నదంటే దానికి కారణం మంత్రులు చెప్పుకొంటున్నట్లు ప్రభుత్వ ఘనకార్యాలు కాదనీ, మళ్ళీ ఎన్నికలు పెడతామని భయపెట్టి, ఆశలుచూపెట్టి కొందరు స్వతంత్రులను, తక్కినవారిని వలలో వేసుకొనడం, కృషికార్‌లోక్ పార్టీ ద్రోహచింతనల వల్లనే మనగలిగిందన్నారు.

రాయలసీమ ప్రాజెక్టులు

ఆయన యింకా యిలా అన్నారు. "తెలుగు ప్రజలకు కృష్ణా పెన్నారు ప్రాజెక్టువల్ల మోసం జరుగుతుంటే ఈ తెలుగు మంత్రులు నోరుమూసుకొని నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారు. రాయలసీమప్రజల పైకేమలా లికించేవిగు. రాయలసీమ కరువు శాశ్వత నివారణకు గాను గండికోట, పిట్టేశ్వరం, తుంగభద్రా ఎగువ కాలువను నిర్మించవలసిందని షేము కోరితే పట్టించుకోరు. నిమ్మళమైన మద్య నిషేధాన్ని రద్దు పరిస్తే ఐదు సంవత్సరాలలో వచ్చే 25 కోట్లతో పై మూడు ప్రాజెక్టులు నిర్మించి రాయలసీమనుండి దరిద్ర దేవతను పారద్రోలవచ్చు. కరువు వచ్చినప్పుడల్లా అప్పటికప్పుడు తాత్కాలికంగా ఏవో కొరగాని పనులు చేయిస్తే అందువల్ల ఎవరికీ లాభంలేదు. కరువును పూర్తిగా నివారించడంలో విజ్ఞతకలదు. ఆంధ్ర రాష్ట్రంలో న్యాయమైన, సామరస్యమైన విధంగా పరిష్కారం కావడానికి తోడ్పడుతాము.

"మద్రాసు విషయమై అటు తమిళ కాంగ్రెసు, తమిళ ప్రజాసోషలిస్టు పార్టీ, యిటు ఆంధ్ర కాంగ్రెసు, ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ తమలో తామే పోట్లాడుతూ వుంటే, మేము ఆంధ్రలోనే ఆంధ్రరాజధాని అనీ, ఆ రాజధాని సర్వులకు అందుబాటులో వుండాలనీ అన్నాము. అసలు శ్రీ సంజీవరెడ్డిగారు ఒక కోటిరూపాయల పరిహారంతో మద్రాసు వదలి వేసి విభజనసంఘ నివేదికపై సంతకం పెట్టియున్న సంగతి ప్రజలు మరువరాదు. ఈఎత్తులేపీపారనందున ఇప్పుడు శ్రీబాగ్ ఒడంబడిక పేరుతో రాయలసీమ - సర్కారు విభేదాలను రెచ్చగొడుతున్నారు. ప్రజలు ఈ విషయం గమనించాలని మనవి."

తర్వాత ఆంధ్రరాష్ట్ర సత్యరాభివృద్ధికై యిటీవల ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ ప్రకటించిన కనీస కార్యక్రమాన్ని విపులీకరించారు. కరువులో తోడ్పడిన సోవియటు, చైనాలను ప్రశంసించారు.

తదనంతరం జిల్లాకమ్యూనిస్టు నాయకుడు శ్రీ బి. గోపాలకృష్ణగారు ఈ 29 వ తేదీన జరుగనున్న స్థానిక పంచాయతీ బోర్డు ఎన్నికలను గురించి, ప్రజల కర్తవ్యాన్ని గురించి ఉపన్యసించారు. అధ్యక్షుని వందన సమర్పణలతో సభ ముగిసింది. (వి. వి.)

చదవండి
సోషలిస్టు సిద్ధాంతాలు - ఆచరణ
వెల : 0-10-0.

అమాయక ప్రజలపై కడప ప్రొహిబిషన్ సిబ్బంది దౌర్జన్యం

జిల్లా వ్యవసాయ కూలీ సంఘ సభ్యుని నిరసన

కడప, ఏప్రిల్ 20

కడపజిల్లా వ్యవసాయ కూలీసంఘ కార్యవర్గ సభ్యుడు శ్రీ యస్ ఈశ్వర రెడ్డిగారు ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు.

కడప తాలూకా జమాల్‌పల్లె దగ్గర కొండ క్రింద ప్రొహిబిషన్ డి. వై. యస్.పి., సర్కిల్ ఇన్‌స్పెక్టరు, పెండ్లిమర్రి సబ్‌ఇన్‌స్పెక్టరు- వీరి నాయకత్వాన 70 మంది పోలీసులు, ఒకవ్యాను, ఒక జీపుకారుతో వచ్చి, ఈ నెల 14 వ తేదీన బస ఏర్పాటు చేసుకొన్నారు.

గోపలాపురం, ఓబలంపల్లె, జమాల్‌పల్లె గ్రామాలనుండి లైసెన్సుఫారాలు తీసుకొని టుమికి ఆకులు వగైరాలకు వెళ్లుతున్న స్త్రీలు, పురుషులు, పిల్లలను అడ్డగించి, కొండలో ఊటకడవలు వున్నవని, వారిని భయపెట్టి కొండపైనుండి క్రిందికి ఊటకడవలు మోయించారు.

వీరి వెంబడి ఓబలంపల్లె నుండి వచ్చిన 14 సంవత్సరాల పిల్లవానిని, ఆ పూరిలో ఎవరెవరు సారాయి కాస్తున్నారని దెదరించి అడిగారు. తనకు తెలియదని ఆ పిల్లవాడు చెప్పగా వాని దగ్గరవున్న గొడ్డలి లాక్కొని, లాఠీలతో బాదారు.

గోపలాపురంవద్ద మట్టి త్రవ్వుతున్న హరిజనుల నిద్దరిని కూడ ఊటకడవలు మోయవలసిందని నిర్బంధించారు.

పెండ్లికొడుకు అరెస్టు - విడుదల

ఈ నెల 4వ తేదీన గోపలాపురం హరిజనవాడలో అకస్మాత్తుగా దాడి చేసి ఒక పెండ్లి కొడుకును, నలుగురు హరిజనులను నిష్కారణంగా అరెస్టు చేశారు. ప్రజలంతా చెప్పుకోగా పెండ్లికొడుకును మాత్రం వదలిపెట్టారు. వెంటనే వజ్రవాడకు పోయి, మరో యిద్దరిని అరెస్టుచేసి సారాయిబట్టి కేసు బనాయించారు.

పనులులేక భార్యా బిడ్డలతో పస్తులుండే హరిజన కూలీలపై ఈ విధమైన అన్యాయపు కేసులు బనాయించి వారి కుటుంబాలను కష్టాలకు గురిచేయడం ఘోరమైన విషయం. ప్రభుత్వం ఇకనైనా ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని, ప్రజలపై దౌర్జన్యం జరిపిన పోలీసులపై చర్య తీసుకోవాలని కోరుతున్నాము.

బందరు మునిసిపల్ కార్మికుల విజయం

బందరు, ఏప్రియల్ 22

మున్సిపల్ కార్మికులకు యిండ్లఅద్దె, రుసుములు వెంటనే యిస్తామని కార్మికులు జరిపిన విన్యప్రదర్శన ఫలితంగా బందరు మునిసిపల్ చెయిర్మను 19 వ తేదీన అంగీకరించారు. బంధ్ విషయం కంట్రాక్టరుకు యివ్వటమో, లేక డ్రయివరును, పిక్కర్‌ను నియమించుటతో పునరాలోచిస్తామని కూడా వాగ్దానంచేశారు. ఈ సమస్యలను మున్సిపల్ కౌన్సిల్ చర్చించేటప్పుడు మునిసిపల్ కార్మికసంఘ ప్రతినిధులుకూడా హాజరు కావచ్చునని వారి ఎదుటనే ఈ సమస్యలపై నిర్ణయాలు చేస్తామని హామీకూడా యిచ్చారు. మునిసిపల్ కార్మికులు 17 వ తేదీన మున్సిపల్ కౌన్సిలు సమావేశం జరుగుతుందని తెలిసి మెస్తరు అందరు సమావేశ స్థలానికి వెళ్ళారు. ఈ ప్రదర్శకులను చూసి కౌన్సిల్ సమావేశం రద్దుచేశారు. అయినా కార్మికులు తమ పట్టుదల విడువకుండా మునిసిపల్ కమిషనరువద్దకు, తదుపరి చైర్మన్ వద్దకు వెళ్ళి తమ కోర్కెలను వివరించారు. కార్మికుల ఐక్యశక్తికి విజయం లభించింది. (వి. వి.)

సంక్షిప్త వార్తలు

జమీందారు

కృష్ణాజిల్లా జమీందారులకుర్రలో ఈ నెల 20 వ తేదీన శ్రీపాట్టి శ్రీరాములు గారి పేరిట ఒక గ్రంథాలయం స్థాపించబడింది. దానికి శ్రీ పెయ్యేట గోపాలకృష్ణమూర్తిగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కొల్లి వీరరాఘవయ్యగారు గ్రంథాలయమునకు భూనుకొన్న విద్యార్థుల కృషిని కొనియాడారు.

గుడివాడ

గుడివాడలో కీ. శే. త్రిపురనేని రామస్వామి చౌదరిగారి స్మారక చిహ్నంగా ఏప్రిల్ 21 వ తేదీన కవిరాజ చికిత్సాలయం స్థాపించబడింది. పి. డబ్ల్యు. డి. ఇంజనీరు శ్రీవి. నరసయ్య చౌదరిగారు ప్రారంభోత్సవం చేశారు. పలువురు పురప్రముఖులు సభకు హాజరైనారు.

హిందీ 'మధ్యమ' 'ప్రాథమిక' పరీక్షల ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 23

దక్షిణ భారత హిందీ ప్రచారసభ (మద్రాసు) వారిచే గత ఫిబ్రవరినెలలో జరుపబడిన 'మధ్యమ' 'ప్రాథమిక' పరీక్షల ఫలితాలు వరుసగా ఏప్రిల్ 27, 28 తేదీలలో ప్రకటించబడునని పరీక్షా మంత్రి తెలియజేస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీ మహాసభ

రేపల్లెలో మే 3, 4 తేదీలలో

ప్రతినిధులు విరివిగా వచ్చి సభను జయప్రదం చేయాలని ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

రేపల్లె, ఏప్రిల్ 22

ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయకూలీ సంఘ ప్రధాన కార్యదర్శి గుంటూరు దాసయ్యగారిగిరుపు ప్రకటన చేస్తున్నారు.

గత 15 సంవత్సరాలుగా ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయకూలీసంఘం రాష్ట్రంలోని వ్యవసాయకూలీల హక్కుల కోసం పోరాటాలు సాగించింది. ముఖ్యంగా వేతనాలు, బంజరు సమస్య, పాలేళ్ల కనీస హక్కులు, కాక డిపోలు మొదలగు సమస్యలపై వివిధ రూపాలలో ఆందోళన పోరాటాలు కూడా సాగించింది.

ఆ విధంగా సాగించిన పోరాటాల ఫలితంగా కాంగ్రెసు ప్రభుత్వం వ్యవసాయ కూలీ సంఘాలపైనా, కార్యకర్తలపైనా విరుచుకుపడి కందికట్ల నాగభూషణం, చల్లపల్లి నారాయణరావు, మేరుగు శ్రీరాములు, మల్లి భార్గవశర్మగార్ల వంటి ప్రజా సేవకులను హత్యచేసింది.

అయినప్పటికీ వ్యవసాయ కూలీ సంఘ పలుకుబడి పీడిత ప్రజల్లో విస్తారంగా వ్యాపించింది. తమ దైనందిన సమస్యలను తీర్చుకొనేందుకు వ్యవసాయ కూలీసంఘం వైపుకు చూస్తున్నారు.

ఇప్పుడు మన మహాసభ జరుగబోతూంది. గతంలో మనం వివిధ కాలాలలో వివిధ నినాదాలిస్తూ వచ్చాం. వీటన్నింటిని సమీక్షచేసుకుని ఆంధ్రదేశ వ్యవసాయ కూలీలందరికీ అందుబాటులో వుండి, ఆచరణ సాధ్యమైన కార్యక్రమాన్ని, నినాదాలను రూపొందించుకోవలసిన బాధ్యత యీ మహాసభమీద వుంది.

రాష్ట్రంలో వివిధ సిద్ధాంతాలు, విభిన్న ఆశయాలు కలిగినవారు కూడా కొంతమంది వ్యవసాయ కూలీలకోసం తాము అనుకున్న పరిధుల్లో పనిచేస్తున్నారు. అలాంటి వారిని కూడా యీ మహాసభకు వచ్చేలా చూడాలి.

ఈ సైనికయాలను గుర్తించి వివిధ కమిటీలు శ్రద్ధతీసుకొని ఎక్కువమంది ప్రతినిధులను పంపి సభను దిగ్విజయం చేయగోర్తాను. ప్రతి 200 మంది ప్రాథమిక సభ్యులకొక ప్రతినిధి చొప్పున మహాసభకు పంపాలి. ప్రతినిధి రుసుం రు 1-0-0. ఏఏతాలూకా, జిల్లాలనుండి ఎంతమంది ప్రతినిధులొస్తున్నారో వారి జాబితాను మే 1 వ తేదీనాటికి తాలూకాకమిటీలుగాని, జిల్లా కమిటీలుగాని ఆహ్వానసంఘం కార్యాలయానికి పంపాలి. ఎట్టి పరిస్థితుల్లోను ప్రతినిధులందరు 2 వ తేదీ సాయంకాలానికి రేపల్లెరావాలి. 3 వ తేదీ ఉదయము 8 గంటలకు మహాసభ తప్పక ప్రారంభించబడుతుంది. మహాసభకు వచ్చేప్పుడు మీ మీ తాలూకా, జిల్లాలలో గల సభ్యత్వ సంఖ్య, రాష్ట్ర సంఘానికి రావలసిన సభ్యత్వ రుసుం తీసుకురావలసిందిగా కోరుతున్నాను.

గమనిక: తెనాలి నుండి రైలు మీదగాని, కారుమీదగాని రేపల్లె రావచ్చును. నిడుబ్రోలు స్టేషనులో దిగినా అక్కడినుండి రేపల్లె కారుమీద రావచ్చును.

కిసాన్ కార్యకర్తలకు ఉరిశిక్షలు

రజాకార్లను ఎదిరించిన వీరులకు

నల్లగొండ, ఏప్రిల్ 23

నిన్నటిరోజున నల్లగొండ సెషన్సు జడ్జి వెంకులు, లింగారెడ్డి, వెంకటనరసు అనే రైతుసంఘ కార్యకర్తలకు ఉరిశిక్ష విధించారు.

రజాకారు దౌర్జన్యకాలంలో వీరు కొందరు రజాకార్లను చంపారని పోలీసుల ఆరోపణ.

ఇదివరలో ఇటువంటి కేసులలోనే మంగారెడ్డి, చలమారెడ్డిగార్లకు ఉరిశిక్షలు విధించబడిన విషయం పాఠకులకు విదితమే.

కింగ్ కోఠీ ముందు నిరశన వ్రతం

సర్చిఖాన్ ఉద్యోగి సంఘ కార్యదర్శి అరెస్టు

హైద్రాబాద్, ఏప్రిల్ 27

సర్చిఖాన్ ఉద్యోగి సంఘ కార్యదర్శి శ్రీ అహమ్మదాలీ నేడు కింగ్ కోఠీ ముందు నిరశనవ్రతం ప్రారంభించారు. ఆయనను పోలీసులు వెంటనే అరెస్టు చేశారు.

ఇంతవరకు సర్చిఖాన్ ఉద్యోగులు 155 మంది తమ హక్కులకై సత్యాగ్రహం చేస్తున్నందుకు అరెస్టు చేయబడ్డారు.

చదవండి
తెలుగు తొలకరి (పాటలు)
వెల : 0-6-0.
♦ ♦ ♦
గతితార్కిక చారిత్రక భౌతికవాదం
వెల : 0-6-0.

తెలంగాణా

బ్రాహ్మణపల్లిలో స్మారక సభ

మధిర, ఏప్రియల్ 22

మధిరతాలూకా బ్రాహ్మణపల్లెలో ఏప్రిల్ 28 వ తేదీన రజాకారులచేత కాంగ్రెసు మిలిటరీచేత హత్యకావించబడిన 6 గురు వృతయోధుల స్మారక సభ జరుగుతూంది. సభలో శ్రీ రావి నారాయణరెడ్డిగారు ఉపన్యసిస్తారు.

మృతవీరుల జీవితాలు

1. గాదె మాధవరెడ్డి (బ్రాహ్మణపల్లి)

24 యేండ్ల యువకుడు. ధనికరైతు కుటుంబంలో జన్మించాడు. 1945 లో పార్టీసభ్యుడుగా చేరి, 1947 నుంచి జరిగిన నైజాం రజాకారు దుష్కృత్యాల నుంచి ప్రజల ధనమాన ప్రాణాలను రక్షించటానికిగాను ప్రజలను సంఘటితపరచి అనేక వీరోచిత కార్యాలు చేసిన వీరుడు. ఈ ప్రజా సేవకుని కాంగ్రెసు బురఖాలోవున్న జేరముఖు ఏజెంటు 1948 ఏప్రిల్‌లో కలకోట గ్రామ గూండాలను పుసిగొల్పి హత్య గావించాడు.

2. గాదె నారాయణరెడ్డి (బ్రాహ్మణపల్లి)

3. గాదె పిచ్చిరెడ్డి (బ్రాహ్మణపల్లి)

పేదరైతు కుటుంబంలో జన్మించిన యీ యువకుల లిద్దరు రజాకారు వ్యతిరేక పోరాటకాలంలో ఒక దళానికి నాయకత్వం వహించి రజాకార్లను, మిలిటరీని ముప్పుతిప్పలు పెట్టిన అపర యోధులు. లచ్చగూడెంవద్ద రజాకార్లు ఈ వీరులను అకస్మాత్తుగా పట్టుకొని బాధించి, చిత్రవధచేసి 1948 సెప్టెంబరులో కాల్చి చంపారు. కమ్యూనిస్టు పార్టీ అజేయమని అంటూ యీ పార్టీ సభ్యులిద్దరు తమ అమూల్యమైన జీవితాలను చాలించారు.

4. పైడిపల్లి జోగయ్య (కలకోట)

విదవఫారం చదువుతున్న జోగయ్య 1947 పోరాట పిలుపును అందుకొని విద్యార్థి దళాన విరమించి దళాలలో అతి సాహసాన్ని ప్రదర్శించినాడు. రాయన్నపేటవద్ద జరిగిన రజాకార్ల వ్యతిరేక సాయుధ ఘర్షణలో ఈ విద్యార్థి గెరిల్లా వీరుని శత్రువు పట్టుకొన్నాడు. చిత్రహింసను పెట్టినా ఒక్క రహస్యం కూడా గోటపలుకలేదు. 1948 జులైలో రజాకార్లు కాల్చి చంపారు. ఈ వీరునితోపాటు చావాపుల్లయ్య (రాయనపేట) అనే మరొక యువకునికూడ రజాకార్లు తమ పొట్టన పెట్టుకున్నారు.

5. నల్లమల గోపయ్య (బ్రాహ్మణపల్లి)

వయస్సు 30 ఏండ్లు. 1945 నుంచి కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజరుగా పనిచేసి ప్రజా సేవలో గణుతికెక్కిన యోధుడు రజాకారు వ్యతిరేక పోరాటకాలంలో దళాలకు నాయకత్వం వహించి ప్రముఖ పాత్ర నిర్వహించాడు. తీవ్రమైన గుండెజబ్బుతో బాధపడుతూ యూనియన్ ఆంధ్రలో ఒకచోట మంచు తింటుండగా యీ వీరుని ఒక ద్రోహి చెప్పిన సమాచారంతో కాంగ్రెసు ప్రభుత్వం పట్టుకొని నానా రకాల చిత్రవధచేసి విభలై కొన్ని గ్రామాలు త్రిప్పి సెంట్రలు జైలులోపెట్టి తిరిగి మాణిక్యారాం మిలటరీ క్యాంపుకు తీసుకువచ్చి పారిపోతున్నాడని నెపం పెట్టి, కాంగ్రెసుప్రభుత్వం దారుణంగా కాల్చి చంపింది.

6. కొంగర అచ్చయ్య (మల్లవరం)

1947 రజాకార్ వ్యతిరేక పోరాట కాలంలో దళాలలో చేరి అతి సాహసాన్ని ప్రదర్శించి, ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న వ్యవసాయ వర్గానికి చెందిన వృతవీరుడు. 1950 లో పైడిపల్లి రాజయ్యనే ప్రజా హంతకుడు మిలిటరీని హంగామాగార్డులను వెంట పెట్టుకొని వచ్చి మల్లవరంవద్ద ఒక చేలో యీ వీరుడువుండగా పట్టుకొని కాల్చి చంపారు.

రహస్య కమ్యూనిస్టుల బహిరాగమనం

జనగామ, ఏప్రిల్ 22

జనగామతాలూకా కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ అంకిరెడ్డి సోమయ్య నిన్నటిరోజున బహిరంగంగా ప్రజా జీవితంలో పాల్గొనడానికి వచ్చారు.

ఈయన ఆరేండ్లనుంచి రహస్య జీవితం గడుపుతున్నారు.

కొండపల్లి గోపాలరావు

మానుకోట తాలూకా ఆంధ్రమహాసభ నాయకుడు శ్రీ కొండపల్లి గోపాలరావు ఏప్రిల్ 13 వ తేదీన రహస్యజీవితాన్ని వదలి బహిరంగంగా మానుకోట వచ్చారు.

మీరు గడిచిన 3 ఏళ్లుగా రహస్య జీవితం గడుపుతున్నారు.

శ్రీ నల్లమల ప్రసాద్

మధిర తాలూకా గోపవరం కాపురస్తులు శ్రీ నల్లమల ప్రసాద్ ఏప్రిల్ 20 వ తేదీన రహస్య జీవితం వదలి బయటకు వచ్చారు. మీ వతన్ ఏండ్లుగా రహస్య జీవితం గడుపుతున్నారు.

శ్రీ ఎస్. పుష్పసేన్

ఏప్రిల్ 23 వ తేదీన వరంగల్ తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎస్. పుష్పసేన్ ఏడేళ్ళ రహస్య జీవితాన్ని విరమించి బహిరంగంగా వచ్చారు.

హిందీ 'ప్రవేశిక' పరీక్షా ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 24

దక్షిణ భారత హిందీ ప్రచారసభ (మద్రాసు) వారిచే గత ఫిబ్రవరి నెలలో జరుపబడిన 'ప్రవేశిక' పరీక్షలో ఈ గీటుపేర్కొన్న రిజిస్టరు నంబర్లు గల అభ్యర్థులు నెగ్గినట్లు పరీక్షా మంత్రి ప్రకటిస్తున్నారు.

ప్రథమ శ్రేణి

404 2276 and 2319

ద్వితీయ శ్రేణి

1 6 to 9 12 15 17 19 20 22 23 25 to 28 33 43 44 49 50 52 56 57 64 67 70 72 75 76 78 to 80 83 to 88 93 95 97 100 03 05 15 16 22 23 25 27 30 32 33 36 37 39 45 56 58 to 61 63 to 68 72 75 76 78 81 82 92 to 96 98 200 15 16 19 to 22 26 29 39 45 52 54 64 to 66 70 73 82 83 90 91 308 09 13 17 18 31 33 37 39 to 41 46 52 59 60 62 68 to 70 76 81 82 85 93 97 98 405 08 09 11 13 15 18 20 22 26 29 30 32 to 34 36 39 40 43 44 46 47 57 60 68 71 89 92 95 99 501 04 13 19 21 to 23 37 38 44 47 50 57 60 65 68 70 73 to 78 83 86 90 93 97 602 04 06 07 15 20 25 27 28 33 38 42 44 to 46 48 61 66 to 68 70 to 73 75 to 77 79 81 88 to 93 95 96 98 99 702 04 08 10 21 24 25 27 to 30 33 39 51 to 53 55 to 58 66 69 71 87 to 90 95 97 804 to 07 10 15 16 20 22 to 24 27 30 35 38 to 40 44 45 47 50 54 56 57 60 61 63 to 65 71 73 80 83 86 88 90 91 93 96 98 99 900 01 06 08 to 10 12 17 18 20 22 to 24 34 36 to 38 43 47 49 51 53 to 55 61 62 68 69 71 74 78 80 81 85 95 96 99 1000 02 03 07 to 09 11 13 16 to 18 33 38 49 56 89 92 94 1106 09 10 12 23 31 32 34 41 54 69 78 84 87 93 95 1205 06 16 18 21 28 39 44 45 49 53 63 66 78 85 90 91 96 1300 01 07 08 10 11 13 16 17 32 35 38 to 40 49 53 55 57 60 to 62 66 67 69 74 79 92 96 1401 02 04 11 to 14 27 39 40 49 50 53 55 62 67 80 1506 16 to 18 29 33 35 39 40 46 62 65 66 71 73 74 77 to 79 90 99 1603 to 05 07 09 21 29 32 33 40 42 43 51 53 55 58 61 63 67 69 74 79 81 to 85 91 93 94 96 1700 01 06 12 14 21 30 33 42 45 48 49 53 57 60 73 82 to 84 93 99. 1802 11 15 20 26 35 to 37 39 40 43 45 51 52 55 59 62 64 to 66 68 71 73 75 82 93 98. 1906 09 11 18 21 25 29 32 41 52 to 54 57 60 68 70 77 81 93 96 98. 2001 to 04 08 09 12 18 22 to 24 26 to 28 30 34 41 46 50 60 64 68 71 76 78 87 to 94 96 99. 2103 06 08 13 16 17 42 45 54 67 69 70 80 84 87 88 98. 2200 07 15 to 17 28 29 37 48 50 56 60 64 66 68 71 75 77 79 80 84 89 92 99. 2300 03 05 10 13 16 21 to 23 26 28 to 30 36 to 38 41 44 46 55 56 60 61 67 68 71 72 80 82 91 94 98 99. 2401 04 to 07 10 19 23 to 30 36 to 40 42 to 46 52 54 57 59 61 62 64 69 79 to 82 87 88 91 93 95 to 97. 2506 07 13 16 27 28 31 32 40 41 44 45 52 58 59 62 to 64 66 68 69 71 72 74 76 77 87 88 91 95 97. 2601 to 03 05 06 16 18 24 26 30 44 45 53 54 56 57 59 61 63 66 70 71 79 89 92 95 2714 19 24 28 to 33 38 40 41 46 55 57 60 61 64 82 87 88 91 to 93 96 98. 2802 04 05 07 to 09 11 18 25 6 35 41 42 46 48 52 53 57 61 to 64 79 84 86 90 92 to 94 99. 2900 01 05 to 07 09 11 12 14 16 17 20 22 28 29 33 34 36 38 to 41 49 50 52 60 62 64 66 67 69 71 72 86 93 95 3002 09 11 12 18 25 34 37 40 42 45 48 50 57 58 73 77 88 95 98 99 3100 01 11 12 16 20 22 to 26 30 32 41 44 45 48 50 54 58 61 75 76 80 to 85 92 94 96 3201 04 10 12 11 18 21 27 to 33 35 45 55 58 61 66 67 69 70 84 94 98 3302 06 08 to 10 16 18 36 40 47 52 59 61 71 82 83 90 98 99 3404 08 to 10 12 17 to 19 23 24 29 34 48 55 56 60 to 62 79 85 86 88 96 97 3515 23 29 31 35 to 38 43 44 48 53 56 to 58 61 66 67 72 73 75 to 77 81 83 87 91 93 98 99 3600 01 09 10 14 18 and 26

ప్రాంతీయ భాషలో వుత్తీర్ణులై సర్టిఫికేటు పూర్తి చేసుకొన్నవారు :-

48 69 225 484 635 97 703 07 79 874 79 930 57 84 1162 72 1204 22 1318 23 50 87 88 1407 29 45 69 81 to 83 98 1559 60 72 88 1648 49 57 98 1703 07 08 1879 90 1920 33 82 2152 73 2233 57 2311 2409 76 2535 2634 36 37 2706 68 69 2830 2902 08 30 61 76 77 3005 16 54 74 75 85 3140 69 71 77 88 3211 54 3323 38 39 64 95 3405 to 07 11 20 22 42 63 64 67 73 78 84 3517 40 42 52 and 68

మౌఖిక పరీక్షలో వుత్తీర్ణులై సర్టిఫికేటు పూర్తి చేసుకొన్నవారు :—

30 to 32 94 190 91 214 388 473 to 75 82 558 88 652 84 85 763 64 99 802 75 to 78 81 926 to 28 35 58 90 1015 57 70 95 1165 to 67 1213 14 19 24 27 43 59 98 99 1322 28 1403 16 30 36 37 61 66 86 94 1585 1654 77 99 1704 15 35 1812 28 69 1930 75 2035 2149 to 51 2209 69 2345 2466 2511 2635 80 to 84 2771 72 2849 95 to 98 2921 57 3006 43 3178 3236 71 3325 42 49 62 63 93 3483 3500 05 07 19 25 and 27

ప్రాంతీయభాష, మౌఖిక పరీక్షలలో వుత్తీర్ణులై సర్టిఫికేటు పూర్తి చేసుకొన్నవారు :—

1105 61 1470 87 88 2685 2773 74 3015 3223 3330 65 94 and 3524

వ్రాత పరీక్షలో మాత్రమే ఉత్తీర్ణులైనవారు :—

2 13 248 425 37 52 83 87 91 512 20 82 616 916 25 33 67 79 82 1592 1641 1767 89 1809 17 78 81 1934 2059 2166 71 2283 85 2366 2471 72 2512 55 78 2655 2759 79 99 2837 45 2944 3001 10 31 94 3115 95 3200 46 59 65 68 93 3312 17 3401 36 41 43 44 57 3534 39 60 69 to 71 and 82.

హిందీ వ్రాత పరీక్షలో మాత్రమే ఉత్తీర్ణులైనవారు :—

541 1182 1203 10 87 1365 1610 2575 2739 2880 2945 70 3052 3127 3207 81 3440 and 99

హిందీ వ్రాత, మౌఖిక పరీక్షలలో మాత్రమే ఉత్తీర్ణులైనవారు :—

89 162 314 462 518 39 43 51 53 55 63 96 630 62 705 73 1032 1152 1424 32 90 1513 15 21 81 89 1634 1717 47 56 1850 1983 2025 37 2112 19 2274 93 2450 2530 81 2604 2745 2844 54 2953 54 3004 59 71 3153 93 3250 91 3301 3414 to 16 21 30 39 70 71 80 and 3612.

రేడియో

ఏప్రిల్ : 26 ఆదివారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 మద్రాస్ వలె; 7-30 మద్రాస్ వలె; **8-0 (ఆం. వా); మధ్యాహ్నం : 1-0** మద్రాస్ వలె; 1-30 మద్రాస్ వలె; 1-40 (హిం. వా); 1-50 (తె. వా); 4-0 బొమ్మరిల్లు; **సాయంత్రం : 5-30** మేడూరి నరసింహారావు : వీణ; 5-50 ఎస్. పి. ఆర్. విఠల్‌రావ్; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6-15 గీతావళి : సి. రామారావు; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 వినోద కార్యక్రమము; నిర్వహణ: కొప్పరపు సుబ్బారావు; 8-0 ఎస్. పి. ఆర్. విఠల్‌రావు; 8-30 మేడూరి నరసింహారావు : వీణ; 9-0 ("ఆం. వా); 9-15 గీతావళి : సి. రామారావు; 9-30 సమాప్తి.

మద్రాసు(బి) (270.8 మీటర్లలో); ఉదయం : 7-0 (తె. వా); 7-15 డి. కె. పట్టమ్మాళ్; 7-30 పిల్లల కార్యక్రమము, (తమిళము); 8-0 (ఆం. వా); **మధ్యాహ్నం : 1-0** ఎలూర్ కృష్ణన్; 1-30 (ఆం. వా); 1-40 కె. వి. సుందరాంబాళ్; 1-50 (తె. వా); 2-0 వేణువు; 2-15 ఆటవిడుపు; 3-0 రాగం తానం పల్లవి; 4-0 దక్షిణదేశ జానపద గీతాలు; 4-30 పాశ్చాత్య సంగీతం; **సాయంత్రం : 5-30** సుందర రాజన్; 6-10 వీణ, వయొలిన్; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 సంధ్యాగానం; 7-45 క్రోతల పరిచయము; 8-0 వయొలిన్; 8-30 రాజం. పుష్పవనం; 9-0 (ఆం. వా); 9-45 పళని విజయలక్ష్మి; 10-0 క్రోతలు కోరిన పాటలు; 10-30 సమాప్తి.

హైద్రాబాదు (411.0) మీటర్లలో ఉదయం : 7-0 (తె. వా); 7-15 ఎ. ఎస్. గోపన్; 8-40 కె. కారదా అనంతాచారి; 8-0 (ఆం. వా); 8-15 (హిం. వా); 8-30 బిస్మిల్లా, సాథీ : మహానాయ్; 9-0 గంగూబాయ్ హంగల్; 9-10 సలేబిన్ నషీ; 9-15 బాలవినోదం; 9-45 సంగీత శిక్షణ; 10-0 ఆనో బచ్చో; **మధ్యాహ్నం : 12-30** మిలేజులేగానే; 12-50 (మ. వా); 1-0 శ్రీ సంసార్; 1-30 బసవరాజు అప్పారావు గేయాలు; 1-40 బి. ఎస్. రాజయ్యంగార్; 1-50 (తె. వా); **సాయంత్రం : 5-30** మరాటీలో కార్యక్రమము; 6-0 క్వాయం హుస్సేన్ : సారంగి; 6-10 స్థానిక ప్రకటనలు; 6-15 రఘువీర్ సింగ్; 6-30 వహీద్ ఉద్దీన్; 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ; 7-45 (క. వా); 8-0 (ఉ. వా); 8-15 రఘువీర్ సింగ్; 8-30 ఎ. ఎస్. గోపన్; 9-0 (ఆం. వా); 9-15 శాస్త్రీయ సంగీత్; 10-15 సమాప్తి.

కొండపల్లి క్రోమైట్ గని మూసివేత

కార్మికులకు నష్టపరిహారం యివ్వడానికి యజమానుల ఒప్పందం

విజయవాడ, ఏప్రిల్ 22

కొండపల్లి క్రోమైట్ గనియజమానులైన బిన్నీ కంపెనీ, గనిలో క్రోమైట్ నిరివిగ లభించనందున నేటి వరకు గనిపై పెట్టిన డబ్బు నష్టమై పోవుటచే గని మూస

ఆదాయపుపన్ను సవరణ బిల్లులోని సౌకర్యాలు

పన్ను ఎగవేసేవారికి, ధనాఢ్యులకు లాభకరమని ప్రజాసభలో శ్రీ వి.పి. నాయర్ విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ఆదాయపు పన్ను సవరణబిల్లులో కలిగించబడుతున్న సౌకర్యాలవల్ల ధనవంతులు, పన్ను ఎగవేసేవారు లాభపడుతారని నేడు ప్రజాప్రతినిధుల సభలో కేరళ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. పి. నాయర్ విమర్శించారు.

సెలక్టు కమిటీ పరిశీలించి మార్పులు చేసిన ఆదాయపు పన్ను సవరణ బిల్లుపై నేడు ప్రజాసభ చర్చ ప్రారంభించింది.

ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ బిల్లును చర్చకు ప్రతిపాదిస్తూ బిల్లులోని అంశాలను సెలక్టు కమిటీ సరళం చేసిందన్నారు. గతంలో జరిగిన కార్యకలాపాలకు కూడా వర్తిస్తాయని ప్రత్యేకంగా పేర్కొనబడ్డ క్లాజుల విషయంలో తప్ప బిల్లులోని మిగతా క్లాజులన్నీ 1952-53 సంవత్సరం నుండి అమలులోకి వస్తాయని స్పష్టం చేయబడిందన్నారు.

ఆదాయపు పన్ను అపెలేట్ ట్రిబ్యునల్ అధ్యక్షుడు ఎల్లప్పుడూ జడ్జీయే వుండాలని సెలక్టు కమిటీ చేసిన సవరణకు శ్రీ దేశముఖ్ హర్షం వెలిబుచ్చారు. పన్ను చెల్లించని వారి ఆస్తి తదితర సమాచారాన్ని కోరడంలో ఇన్‌కంటాక్సు ఆఫీసర్ అధికారాలపై సెలక్టుకమిటీ కొన్ని నిర్బంధాలు విధించిదని చెప్పారు. పన్ను అంచనా వేయడం కోసమే సమాచారం కోరాలని, ఇన్‌కంటాక్సు కమిషనర్ అనుమతితోనే ఆస్తివివరం అడగాలని నిర్దేశించబడిందన్నారు. విదేశాలలో భారతీయులు సంపాదించిన ఆదాయంపైఇండియాలో పన్ను వేసేటప్పుడు, ఆ దేశంలోని ప్రభుత్వం విధించే అదనపు ఆదాయ పన్ను వగయిరా లెక్కలోనికి తీసుకోబడతాయని పేర్కొన్నారు.

శ్రీ యస్. సి. ఘటర్జీ (హిందూ మహాసభ) చర్చను ప్రారంభిస్తూ పన్ను ఎగవేయడంలో అందెవేసిన చేతులను ఇన్‌కంటాక్సుశాఖ పట్టులో లేకపోగా మామూలుగా పన్ను చెల్లించేవారికి ఈ శాఖ ప్రాణాంతకంగా తయారైందని ప్రజలలో ఒక అభిప్రాయం ఏర్పడిందన్నారు.

శ్రీ రాంకూర్ దాస్ భార్గవా (కాంగ్రెస్ - పంజాబ్) ఇన్‌కంటాక్సు ఆఫీసర్ల దృక్పథంలో పూర్తి మార్పు రావాలన్నారు. తమ ప్రయోజనాలు ఇన్‌కంటాక్సు శాఖ చేతిలో సురక్షితంగా వుంటాయని పన్నుకట్టేవారు అభిప్రాయపడేట్టు చేయాలన్నారు.

శ్రీ వి. పి. నాయర్ (కమ్యూనిస్టు - తిరువాన్కూర్-కొచ్చిన్) మాట్లాడుతూ బిల్లులో కలుగజేయబడుతున్న సౌకర్యాలు ధనవంతులకు, పన్ను ఎగవేసేవారికి లాభదాయక మన్నారు. గృహనిర్మాణానికి ఇన్సూరెన్సు కంపెనీలకు ఇస్తున్న సౌకర్యాలను ప్రస్తావించి, ఈ సౌకర్యాలవల్ల ప్రజలకు, పోలీసీదారులకు, ఇన్సూరెన్సు ఉద్యోగులకు మేలు కలిగేట్టు ప్రభుత్వం చూడాలన్నారు. ఇన్‌కంటాక్సు న్యాయాధికారులకు కార్యనిర్వాహక శాఖతో సంబంధం వుండరాదని, ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ కె. యస్. రాఘవాచారి సూచించారు.

అనాగరికం

డాక్టర్ ఏ. కృష్ణస్వామి (నేషనల్ డెమొక్రాటిక్ పార్టీ - మద్రాసు) మాట్లాడుతూ, కొన్ని కేసుల్లో గత 8 సంవత్సరాలకు పన్నులు వసూలు చేయడానికి టాక్సు కమిషనర్లకు బిల్లు అధికారం ఇస్తున్నదన్నారు. "నాగరిక ప్రజాస్వామ్యంలో అవలంబించ వలసిన పద్ధతి" ఇదికాదని పేర్కొన్నారు.

శ్రీ కృష్ణచంద్ర శర్మ (కాంగ్రెసు-యు. పి.) మాట్లాడుతూ, దొంగసొత్తు కోసం గృహాలలో ప్రవేశించి సోదా చేయడానికి పోలీసువారికి అధికారం వున్నట్లే, అకౌంటు పుస్తకాలు వెతకటానికి ఇన్‌కంటాక్సు ఆఫీసర్లకు కూడా సోదా అధికారాలు ఇవ్వాలని సూచించారు.

శ్రీ కొత్త రఘురామయ్య (కాంగ్రెస్-ఆంధ్ర) సెలక్టుకమిటీ రిపోర్టును బలపరుస్తూ ప్రసంగించిన తర్వాత శ్రీ టి. యస్. సింగ్ (కాంగ్రెస్ - యు. పి.) మాట్లాడుతూ, ప్రభుత్వఆఫీసర్ల రిపైర్ అయిన తర్వాత వ్యాపార సంస్థలలో సలహాదారులుగా చేరి, ప్రభుత్వ రహస్యాలను ఆఫీసర్లకు అందజేయడానికి వీలులేకుండా చట్టం చేయాలన్నారు.

యుద్ధఖైదీల ఆరోగ్యంతో అమెరికన్ల చెలగాట

బుద్ధిపూర్వకంగా వికలాంగులను చేసిన కథనం

హాంకాంగ్ ఏప్రిల్ 23

అమెరికన్లు ఇంతవరకు వప్పుగించిన 550 మంది ఉత్తర కొరియన్ యుద్ధఖైదీలలోను 221 మంది పూర్తిగా వికలాంగులని నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

వీరిలో 189 మంది, అమెరికన్లు తప్పు చికిత్స చేయడంవల్ల వికలాంగులయ్యారు. ఈ తప్పు చికిత్సకు ఉదాహరణ చెబుతూ, మందు పుళ్ళికూ, గుండు దెబ్బలకూ అయోడిన్ ఉపయోగించడంవల్ల, ఆ భాగాలు ఎండుకూ పనికిరాకుండా పోవడం జరిగిందని తెలిపింది.

ఒక బ్యాచిలో అమెరికన్లు ఒప్పగించిన 193 మంది ఖైదీలలో 109 మంది తీవ్రమైన క్షయవ్యాధితో బాధపడుతున్నవారున్నారని తెలిపింది.

"డల్లెస్ ధోరణి దురదృష్టకరం!"

బ్రిటిష్ పార్లమెంటులో నిశిత విమర్శ

లండన్, ఏప్రిల్ 23

అమెరికా అధ్యక్షుడు జనరల్ ఐసెన్‌హోవర్ ప్రతిపాదించిన శాంతిషరతులకు సోవియట్ యూనియన్ త్వరగా తన ఆమోదాన్ని తెలుపకపోతే "అన్ని రంగాల్లోనూ చొరవ తీసుకొని ముందుకు పోవలసివుంటుంది" అని అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ ఇటీవల వ్యక్తం చేసిన ధోరణిని ఖండిస్తూ బ్రిటిషు పార్లమెంటు ప్రభువుల సభలో లార్డ్ హెండర్సన్, "నేటి పరిస్థితుల్లో ఈ ధోరణి చాల దురదృష్టకరమ"ని అన్నాడు.

వెనుకటిలేబర్ పార్టీ మంత్రివర్గంలో విదేశాంగ సహాయ కార్యదర్శిగా ఉండిన లార్డు హెండర్సన్, విదేశాంగ విధానంపై చర్చసందర్భంలో డల్లెస్‌ని ఇలా తీవ్రంగా విమర్శించినప్పుడు ప్రభువుల సభలో అన్నిపక్షాలవారు హర్షధ్వానాలు చేశారు.

"ఐసెన్‌హోవర్ తన శాంతిషరతులను - వీటికిఅంగీకరిస్తే అంగీకరించండి, లేకపోతేపోండి అనే ధోరణిలో ప్రతిపాదించలేదు. కమ్యూనిస్టు దేశాల సమాధాన ప్రయత్నాలకు సుముఖత్వం కనబరచాలన్నదిఅట్లాంటిక్ సముద్రానికి ఇటూ అటూ వున్నవారు అంగీకరించిన విషయం" అని చెప్పి లార్డుహెండర్సన్ ఇంకా యిలా అన్నాడు:

"ఐసెన్‌హోవర్ మరతులకు సోవియట్ వెంటనే అంగీకరించకపోతే అన్ని రంగాల్లోనూ ముందుకు పురోగమించాలిఅని డల్లెస్ అన్న మాటల అర్థ మేమిటో నాకు తెలియదు.

"పరస్పర సద్భావం కుదిరేందుకు జరుగుతూన్న ప్రయత్నాలకు భంగం కలిగించేదేమీ మాట్లాడకూడదని చర్చిల్ అన్నదానితో అందరూ ఏకీభవించాలి"న్నాడు.

జర్మనీ సమస్య

బ్రిటిష్ విదేశాంగ సంయుక్తసహాయ కార్యదర్శి లార్డ్ రీడింగ్ చర్చకు జవాబు చెప్పాడు. జర్మనీ సమస్యను గురించి నాలుగు రాజ్యాల సమావేశం జరపాలని సోవియట్ ప్రభుత్వానికి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు పంపిన ప్రతిపాదన ఇంకా వర్తిస్తుందన్నాడు. పశ్చిమ జర్మనీ ప్రభుత్వంతో కూడా కలిసి ఈ ప్రయత్నాల నింకా కొనసాగించేందుకు నిశ్చయించు కున్నామన్నాడు.

జర్మనీలో "స్వేచ్ఛాపూర్వక ఎన్నికలు జరిగేందుకు అనుకూల పరిస్థితులను నెలకొల్పడమే ఈ సమావేశపు ప్రధానలక్ష్యంగా తాము భావిస్తున్నా"మన్నాడు. సోవియట్ ఇంకా జవాబు చెప్పలేదన్నాడు.

జర్మనీ సమస్య సంతృప్తికరంగా పరిష్కారమయ్యేంతవరకు, పడమటి యూరప్ సమిష్టి రక్షణబలాలను పెంపొందించుకునే కార్యక్రమం నిరంతరంగా కొనసాగవలసిందేనన్నాడు.

ఇటీవల సోవియటు ఘటనలను గురించిమాట్లాడుతూ, "కత్తాన్ని తలచుకుంటూ నిస్పృహ చెందడానికి బదులు ఆశతో కొంచం ముందుకు చూడగల దశ వచ్చిందా అని అనిపిస్తూంది" అని లార్డు రీడింగ్ అన్నాడు.

"అంతా ఒక కొత్త ఎత్తు"

సోవియట్‌పై డల్లెస్ విమర్శ

పారిస్, ఏప్రిల్ 23

"సోవియట్ విధానంలో ముఖ్యమైన మార్పు ఏమీ జరగలేదనీ, సోవియట్ కనబరుస్తున్న శాంత్యభిలాష అంతా ఎత్తుగడల్లో మార్పుమాత్రమే అనీ అట్లాంటిక్ కూటమి కౌన్సిల్ నిశ్చితాభిప్రాయానికి వచ్చిందే"ని అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్ ఈ వేళ ప్రకటించాడు.

"జర్మన్ సైనిక దళాలను నిర్మించనిచే పశ్చిమ యూరప్ దేశాలకు, కమ్యూనిస్టు దండయాత్రను తట్టుకోగల బలం ఊంటుందని నేను నమ్మను. జర్మన్ సేనలతోకూడిన యూరప్ రక్షణ సంస్థ కొద్దిమాసాల్లో ఏర్పడుతుందని ఆశిస్తున్నాన"ని డల్లెస్ అన్నాడు.

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ మంతనాలు

పారిస్‌లో జరుగుతూన్న అట్లాంటిక్ కూటమి కౌన్సిల్ సమావేశం శనివారం సాయంత్రం పూర్తి అవుతుందన్నీ, ఆవెంటనే బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రులు సమాలోచనలు జరుపుతారనీ ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రకటించింది.

అణు యుద్ధ శిక్షణ

మిత్రులకు అమెరికా పాఠాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 23

అణు ఆయుధాలను ప్రయోగించి యుద్ధంచేసే పద్ధతులను యూరోపులోని తన మిత్రదేశాల ప్రధాన సైనికోద్యోగులకు బోధించేందుకు అమెరికా ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ తరీఫీదు వచ్చే మంగళవారం నుండి ప్రారంభమవుతుందని అమెరికా రక్షణశాఖవారు ప్రకటించారు.

జట్ యుద్ధ విమాన నిర్మాణం

పశ్చిమయూరప్ దేశాలకు అమెరికా ప్రోత్సాహం

పారిస్, ఏప్రిల్ 23

బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, హాలెండు దేశాలు అమెరికా ఆధ్వర్యాన జట్ యుద్ధవిమానాల ఉత్పత్తికి కార్యక్రమం వేసుకున్నాయి.

ఈ కార్యక్రమం 1956 నాటికి పూర్తికావాలని అయిదు దేశాలూ కలసి, ఇందుకై 55 కోట్ల డాలర్లు ఖర్చు పెట్టాలని అట్లాంటిక్ యుద్ధకూటమి కౌన్సిల్ సమావేశం ఈ వేళ ప్రకటించింది. ఈ మొత్తం ఖర్చులో సగం అమెరికా రక్షణశాఖధరిస్తుంది. దీనివిషయమై ఒడంబడికమీద అయిదు యూరపు దేశాల రక్షణశాఖామంత్రులు, అమెరికా రక్షణశాఖామంత్రీ సంతకాలు పెట్టారు.

ఇలాంటి ఒడంబడికే ఇటలీసేల సాడా చేయించడానికి అమెరికావారు రాయబారాలు ఒరపుతున్నారు. అవి పూర్తికావస్తున్నాయి.

విషక్రిమి ప్రయోగం

ఐ. రా. సమితి నిర్ణయం

సోవియట్ వ్యతిరేకత

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 23

కొరియాలోనూ, చైనా భూభాగం మీదా అమెరికన్లు విషక్రిములను ప్రయోగించారన్న విషయమై దర్యాప్తు చేసేందుకు అయిదుగురు సభ్యులు గల ఒక సంఘాన్ని నియమించాలన్న తీర్మానం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 51-5 ఓట్లతో ఈవేళ నెగ్గింది. బ్రెజిల్, పాకిస్తాన్, ఈజిప్టు, స్వీడెన్, ఉరుగ్వే దేశాల ప్రతినిధులు ఈ సంఘ సభ్యులు.

అమెరికా, బ్రిటన్ మొదలైన దేశాలన్నీ దీనికి అనుకూలంగా ఓటు చేశాయి. సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ ప్రజారాజ్యాలు వ్యతిరేకంగా ఓటుచేశాయి. ఇండియా, బర్మా, ఇండోనీషియా, సౌదీ అరేబియా దేశాలు నాలుగూ ఓటింగులో పాల్గొనలేదు.

తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ సోవియటు ప్రతినిధి ఆండ్రీ విషిన్‌స్కీ, "నిష్పాక్షిక అంతర్జాతీయ విచారణ సంఘాలెన్నో ఇదివరకే దర్యాప్తుచేసి నిర్ధారణచేసిన విషయంగురించి ఇప్పుడు తిరిగి ఒక విచారణసంఘాన్ని నియమించడం అనవసరం" అన్నాడు. "విషక్రిమి ప్రయోగం జరిగిందన్న విషయం రుజువయింది. దాని నెవరూకాదనలేరు" అని అన్నాడు.

అమెరికా ప్రతినిధి ఎర్నెస్టుగ్రాస్ మాట్లాడుతూ, ఉత్తరకొరియా శిబిరం మధ్యంమీద విషక్రిమిప్రయోగం జరిగిందని గతవారంకూడా వెకింగ్ రేడియో ప్రసారించింది - ఇదంతా అసత్యారోపణ - విచారణసంఘం నియామకానికి వీరెందుకు అంగీకరించరు - అని అన్నాడు. ఈప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నందుకు సోవియటు ప్రతినిధి విమర్శించాడు.

యుద్ధ విరమణ సంప్రతింపులు

ఆదివారం ప్రారంభించాలని ఉత్తర కొరియన్ సూచన

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 24

కొరియాలో సమగ్ర యుద్ధ విరమణ సంప్రతింపులు శనివారం ప్రారంభించాలని అనుకున్నారు. ఈ సంప్రతింపులను ఆదివారం వరకు వాయిదా వేయాలని ఉత్తర కొరియన్లు కోరారు.

(1 వ పేజీ తరువాయి)

టాన్ని అప్పుడే మర్చిపోయారా అని ప్రశ్నించారు.

ఆర్థికశాఖ ఉపమంత్రి జవాబు

చర్చకు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ యం. సి. షా సమాధానంచెబుతూ, ప్రత్యక్ష పన్నుల విధింపు తగ్గించబడిందనడం సరికాదన్నారు. అమెరికాను మినహాస్తే, ఇండియాలో ఆదాయపు పన్ను రేటు అన్ని దేశాలకంటె ఎక్కువగా వుందని చెప్పారు.

పోస్టల్ రేట్లలో హెచ్చింపు వ్యాపారస్తులపై మాత్రమే పడుతుందని సామాన్య ప్రజలపై పడదని పేర్కొన్నారు. పంట ఇన్సూరెన్సుకు సంబంధించిన స్కీము కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపబడిందనీ, వారి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించబడుతుందని చెప్పారు.

బ్యాంకింగు, ఇన్సూరెన్సుల జాతీయకరణ సమస్యను ప్రస్తావిస్తూ, దాని స్వరూపాన్ని గూర్చి అంతగా పట్టించుకోనవసరం లేదని, బ్యాంకింగ్, ఇన్సూరెన్సులపై కంట్రోలు మూలంగానే జాతీయ కరణ ఫలితాలు సాధించడం సాధ్యమేమో చూడాలని శ్రీ షా వివరించారు.

మరణ సుంకాల బిల్లును చట్టం చేయాలని ప్రభుత్వం ఆతురతతో వుందని, వచ్చే పార్లమెంటు సమావేశంలో అది చట్టం చేయండి, ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా, ఆర్థికశాఖ మరణాసంకాలు వసూలు చేయడం ప్రారంభిస్తుందని ఉపమంత్రి చెప్పారు.

శ్రీవాస్తవ్ బిల్లును సభ్యులు ఆమోదించిన లేదువాలి కేంద్ర ఎక్సైజ్, ఉప్పు సవరణబిల్లు కూడా మార్పులేకుండా ఆమోదించబడింది. కౌన్సిల్ నేడు సాయంత్రం 3 గంటలపాటు అదనంగా సమావేశం జరిగింది.

కౌన్సిల్ నేటికి వాయిదా పడే ముందు డిప్యూటీ ఛైర్మన్ ప్రస్తుత సమావేశం మే 18 వరకు సాగుతుందని ప్రకటించారు. రేపు కౌన్సిల్ అవధికార తీర్మానాలను చర్చిస్తుంది.

ఉప రాష్ట్రపతి విదేశ పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మే 18 నుంచి 2 నెలలపాటు విదేశాలలో పర్యటిస్తారు. ఇందులో ఆయన అమెరికాకెళ్లి అక్కడ ప్రభుత్వ అతిథిగా వుంటారు. అటు తర్వాత కెనడాకువెళ్ళి తర్వాత తిరిగి అమెరికా వస్తారు. జులై 1 న పారిస్ చేరుకుని, ఐక్యరాజ్యసమితి సాంస్కృతిక సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

అటుతరువాత బ్రిటన్, బెల్జియం, ఆస్ట్రియా, యుగోస్లోవియా, రోమ్ నగరం సందర్శించి, జూలై 29 ఇండియా చేరుకుంటారు. అన్ని దేశాలలో ఆయన ప్రభుత్వ అతిథిగానే వుంటారు.

ఇండియాకు బర్మా బియ్యం సప్లయి

వస్తుమార్పిడి పద్ధతికి బర్మా అంగీకారం

కలకత్తా, ఏప్రిల్ 23

ఇండియాకు ఈ సీజన్‌లో వస్తుమార్పిడి (బార్టర్) పద్ధతిపై బియ్యం సప్లయి చేయడానికి బర్మా అంగీకరించిందని కేంద్ర ఆహారమంత్రి కిద్వాయి నేడు రంగూన్‌నుంచి తిరిగి వచ్చిన తర్వాత అన్నారు.

మే 2 వ వారం తర్వాత బర్మా ప్రభుత్వ కొనుగోలు అధికారులు ఇండియాకు వస్తారని కిద్వాయి చెప్పారు. ఇండియా ప్రభుత్వంతో చర్చించి, ఇండియానుంచి లాభసాటిగా తీసుకు వెళ్ళదగిన సరుకులను వారు ఎన్నుకుంటారని తెలిపారు.

అసత్యారోపణ ఉపసంహరణ

అమెరికన్ సెనేటు కమిటీ చర్య

వాషింగ్టన్, ఏప్రిల్ 23

తమ చేతిలోఉన్న అమెరికన్ యుద్ధఖైదీలను ఉత్తర కొరియన్లు నానా బాధలుపెడుతున్నారనీ, దీనిని గురించి విచారణ జరిపించాలనీ అమెరికా వారు మొదట అనుకున్నారు.

కాని, వ్యాధిగ్రస్తులైన యుద్ధఖైదీల మార్పిడి ప్రారంభమైన తరువాత, ఇప్పుడా ప్రయత్నం మానుకున్నారు.

ఉత్తర కొరియన్లు అప్పగించిన యుద్ధ ఖైదీలందరూ చాల ఆరోగ్యంగా వున్నారని అమెరికన్ బిలేఖులే చెప్పడించారు.

బజారుధరలు

విజయవాడ, ఏప్రిల్ 24

(మధ్యాహ్నం గం. 1-0)

బంగారం ధరలు

మేలిమి :	పాట్లా	రు. 87-12-0
	మూసా	87- 1-0
	నవరసు	59- 0-0
వెండి :	100 తులములు	160- 0-0
	1 తులము	1-10-0

ధాన్యం ధరలు

24 నెంబరు		రు. 29- 0-0
వంకసన్నాలు		28- 8-0
12 నెంబరు		27- 6-0
ఆక్కుళ్ళు		27- 4-0
కుసుమ		26-12-0
కొణామణి		26-12-0

బియ్యం ధరలు

24 నెంబరు		రు. 67- 0-0
వంకసన్నాలు		62- 8-0
12 నెంబరు		60- 8-0
ఆక్కుళ్ళు		59- 8-0
కుసుమ		58-12-0
కొణామణి		58-12-0

అపరాల ధరలు

మినుములు	240 పౌ॥	రు. 61- 0-0
కందులు	240 పౌ॥	42- 0-0
వల్లపెసలు మాగాణి	,,	54- 0-0
పచ్చపెసలు	,, 230 పౌ॥	51- 8-0
పచ్చపెసలు మెట్టవి	230 పౌ॥	63- 0-0
శెనగలు		57- 0-0
ధనియాలు 90 పౌ॥		34- 0-0
ఉలవలు		45- 0-0
ఆముదాలు		42- 0-0
పంచదార	229 పౌ॥ బస్తా	87- 0-0
బెల్లం మణుగు		6- 4-0
మిర్చి	,,	19- 0-0
నేతిశెనగ పప్పు	177 పౌ॥	73- 8-0
,,	నూనె మణుగు	20- 7-0
,,	కేక్ 160 పౌనులు	15-12-0
,,	మడ్డిపిండి 150 పౌ॥	16-12-0
కొబ్బరి కాయలు	1,000	140- 0-0

ఒపోమాల్టు
ఎవరగా డీర్ఘమై పోయిన శక్తిని త్వరగాయిచ్చును

25—4—53
శ్రీదుర్గాకళామందిరం
గుమాస్తా
నాగయ్య, జయమ్మ, పండరీబాయి
మూడు ఆటలు

శ్రీ లీలామహల్
యాత్రిక్ (హిందీ)
తెలుగు వివరముతో
మూడు ఆటలు

శ్రీమారుతి సినిమా
కన్నతల్లి
జి. వరలక్ష్మి, నాగేశ్వరరావు వగైరా
మూడు ఆటలు

శ్రీ సరస్వతి
అమ్మలక్కలు
యస్. టి. రామారావు, పద్మిని
మూడు ఆటలు

25-4-53 నుండి
విజయవాడ శేషమహల్‌లో
అనియానా చిత్రంతో
కుమోన్ కొండల చిత్రం
పంచరంగులలో ఒక వారం
చూపబడును



మహత్తరమైన బద్రీనాథ్ యాత్రను కష్ట నష్టాలు 500 రూ, ధనం వ్యయంలేకుండా అనాయాసంగా అయాదివంగా దర్శించాలంటే నేడే చూడండి
విజయవాడ శ్రీ రీలా మహల్‌లో
2 వ వారం ప్రారంభం

NEW THEATRES Ltd's HIMALAYAN Epic
YATRIK
DIRECTION KARTIC CHATTERJI music POKAJ MULLICK
న్యూ థియేటర్స్
యాత్రిక్
నటులు: వసంత చౌదరి, తులసీ చక్రవర్తి మొదలగువారు
ప్రతి రోజు 3 ఆటలు

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త :— కొట్రగడ్డ రాజగోపాలరావు
ముద్రణ :— స్వతంత్ర కనీసర్సు లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు: బకింగ్ హాం పేట, విజయవాడ
సంపాదకివర్గం :— మద్దూరి నరసింహరావు [అధ్యక్షుడు]
కంచిపాటి సత్యనారాయణ, కొట్రగడ్డ రాజగోపాలరావు